DD9 వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం, జనవరి 9, 2026

## కేసీఆర్ నివాసంలో మంత్రుల భేటీ

### మేడారం మహాజాతరకు కేసీఆర్ దంపతులకు ఆహ్వానం

### ఆహ్వాన పత్రిక అందజేసిన కొండా సురేఖ, సీతక్క

- తప్పకుండా వస్తామని హామీ ఇచ్చిన కేసీఆర్
- ఆడబిడ్డలకు చీరలు, సారెలు సమర్పించిన కేసీఆర్
- ఈ నెల 28 నుంచి నాలుగు రోజుల పాటు జాతర
- కేసీఆర్ హాజరుపై భక్తుల్లో ఆసక్తి

2 లో



# సిద్ధమవుతున్న మేడారం మహా జాతర



- పనులను పరిశీలించిన మంత్రి సీతక్క
- భక్తులకు ఆటంకం లేకుండా పనులు పూర్తి చేయాలని ఆదేశం
- గద్దెల ప్రాంతం, జంపన్నవాగు, ప్రధాన రోడ్ల పరిశీలన
- అసంపూర్తి పనులు ఉండకూడదని ఆదేశం

ప్రపంచ ప్రఖ్యాత మేడారం సమ్మక్క –సారలమ్మ మహాజాతర సమీపిస్తున్న నేపథ్యంలో, జాతర ప్రాంతంలో చేపట్టిన అభివృద్ధి పనులు భక్తులకు ఎలాంటి ఆటంకం కలిగించకుండా వేగంగా పూర్తి చేయాలని మంత్రి సీతక్క అధికారులను ఆదేశించారు. గురువారం మేడారాన్ని సందర్శించిన మంత్రి, గద్దెల ప్రాంతం, జంపన్నవాగు, రోడ్లగూడెం, చింతలక్రాస్‌తో పాటు గ్రామంలోని ప్రధాన రహదారులను స్వయంగా పరిశీలించారు. జాతరకు వచ్చే లక్షలాది భక్తుల సౌకర్యం దృష్ట్యా, ఏ పనీ అసంపూర్తిగా ఉండకూడదని స్పష్టం చేశారు.

ఏటూరునాగారం క్రైం, (డిడి9 వార్త )

10 లో




## ప్రతి వ్యాపారస్తుడికీ 'ఫుడ్ లైసెన్స్' తప్పనిసరి

- చిన్న వ్యాపారులందరూ రిజిస్ట్రేషన్ చేసుకోవాలి
- లైసెన్సులతోనే రుణాలకు అవకాశం
- ఐటీడీఏ పీఓ బి. రాహుల్
- భద్రాచలంలో ఘనంగా ఫుడ్ సేఫ్టీ లైసెన్స్, రిజిస్ట్రేషన్ మేళాల

14 లో

## చేపలు దొంగలు ఎవరు?



- ఇంటి దొంగలా? బయటి దొంగలా?
- కలకోట చెరువులో చేపల వేటకు దొంగల యత్నం
- దొంగలు పరార్ చేపలు వలలు బుట్టలు స్వాధీనం
- ఇంటి దొంగల సహకారంపై గ్రామంలో గుసగుసలు?

14 లో

మండలంలోని కలకోట పెద్ద చెరువులో చేపలను దొంగతనంగా పట్టేందుకు దొంగలు చేసిన ప్రయత్నాన్ని మత్స్యశాఖ సహకార సంఘం(N49) సభ్యులు అడ్డుకున్నారు.బుధవారం అర్ధరాత్రి సమయంలో దొంగలు చెరువులోకి చొరబడి పెద్ద ఎత్తున చేపలను పట్టేందుకు ప్రయత్నించినట్లు స్థానికులు తెలిపారు,చెరువులో అనుమానాస్పద కదలికలను అలికిడిని గమనించిన సభ్యులు కాపలా దారులతో కలిసి చెరువు వద్దకు చేరుకుని దొంగలను తరిమికొట్టారు. ఈ క్రమంలో దొంగలు ఉపయోగిస్తున్న వలలు, బుట్టలు, ఇతర చేపల వేట సామగ్రిని సభ్యులు స్వాధీనం చేసుకున్నారు.దుండగులు మాత్రం చీకటిని ఆసరాగా చేసుకుని అక్కడి నుంచి పరారైనట్లు సమాచారం.

బోనకల్,జవనరి05,(డీడీ9 వార్త)



# కేసీఆర్ నివాసంలో మంత్రుల భేటీ

- మేడారం మహాజాతరకు కేసీఆర్ దంపతులకు ఆహ్వానం
- ఆహ్వాన పత్రిక అందజేసిన కొండా సురేఖ, సీతక్క
- తప్పకుండా వస్తామని హామీ ఇచ్చిన కేసీఆర్
- ఆడబిడ్డలకు చీరలు, సారెలు సమర్పించిన కేసీఆర్
- ఈ నెల 28 నుంచి నాలుగు రోజుల పాటు జాతర
- కేసీఆర్ హాజరుపై భక్తుల్లో ఆసక్తి

**ఏటూరునాగారం క్రైం, జనవరి 8,(డిడి9 వార్త ):**

ప్రపంచ ప్రఖ్యాత మేడారం సమ్మక్క-సారలమ్మ మహాజాతరకు హాజరుకావాలని మాజీ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు (కేసీఆర్) ను మంత్రులు కొండా సురేఖ, సీతక్క ఆహ్వానించారు.

హైదరాబాద్‌లోని కేసీఆర్ నివాసంలో గురువారం మధ్యాహ్నం ఆయనను మర్యాదపూర్వకంగా కలిసిన మంత్రులు, సమ్మక్క-సారలమ్మ జాతరకు సంబంధించిన ఆహ్వాన పత్రికను కేసీఆర్ దంపతులకు బొట్టు పెట్టి అందజేశారు. ఈ సందర్భంగా "తప్పకుండా మేడారం మహాజాతరకు వస్తాం" అని కేసీఆర్ దంపతులు హామీ ఇచ్చినట్లు సమాచారం. ఆడబిడ్డలుగా తమ ఇంటికి వచ్చి జాతరకు ఆహ్వానించటం సంప్రదాయమని పేర్కొన్న కేసీఆర్, మంత్రులు కొండా సురేఖ, సీతక్కలకు చీరలు, సారెలు సమర్పించి, పసుపు-కుంకుమలతో ఆశీర్వదించి ఘనంగా సాగనంపారు.



ఈ నెల 28, 29, 30, 31 తేదీల్లో నాలుగు రోజుల పాటు మాఘ శుద్ధ పౌర్ణమి పురస్కరించుకుని మేడారం మహాజాతర జరగనుంది.

గతంలో ఎన్నడూ మేడారం మహాజాతరకు రాని కేసీఆర్ ఈసారి అయినా హాజరవుతారా అన్న ఆసక్తితో ప్రజలు, భక్తులు వెయ్యికన్నులతో ఎదురుచూస్తున్నారు.

# కేజీబీవీ విద్యార్థులకు 'సర్వింగ్ హ్యూమానిటీ' చేయూత

- పరీక్షల వేళ 100 మందికి విద్యా సామగ్రి పంపిణీ
- ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఇనుగాల సురేష్ ఉదారత

**ఎటూరునాగారం, జనవరి 8 డిడి9 వార్త**

వార్షిక పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుపేద విద్యార్థినులకు అండగా నిలుస్తూ 'సర్వింగ్ హ్యూమానిటీ ఫౌండేషన్' (SH Foundation) తన ఉదారతను చాటుకుంది. గురువారం మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం (KGBV)లో పదో తరగతి మరియు ఇంటర్మీడియట్ విద్యార్థినులకు ఉచితంగా విద్యా సామగ్రిని పంపిణీ చేశారు.

**చదువుకు పేదరికం అడ్డుకాకూడదు**

ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ ఇనుగాల సురేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సుమారు 100 మంది విద్యార్థినులకు పరీక్షలకు అవసరమైన రైటింగ్ ప్యాడ్లు, పెన్నులు, స్కేళ్లను అందజేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ.. "ఆర్థిక ఇబ్బందుల వల్ల ఏ విద్యార్థి చదువుకు దూరం కాకూడదన్నదే మా లక్ష్యం. ముఖ్యంగా గ్రామీణ ప్రాంత విద్యార్థుల విద్యాభివృద్ధికి మా వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుంది" అని పేర్కొన్నారు.

**హర్షం వ్యక్తం చేసిన విద్యార్థినులు**

పరీక్షల సమయంలో తమకు అవసరమైన సామగ్రిని అందించి ప్రోత్సహించినందుకు విద్యార్థినులు, పాఠశాల సిబ్బంది ఫౌండేషన్ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఫౌండేషన్ ప్రతినిధులను పాఠశాల తరపున శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయ బృందం, ఫౌండేషన్ సభ్యులు మరియు విద్యార్థినులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# భద్రాచలం ఆర్టీసీ డిపో ఏఎంటీగా విజయశ్రీ బాధ్యతల స్వీకరణ

**భద్రాచలం, జనవరి 08 (డిడి9 వార్త)**

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ భద్రాచలం డిపో అసిస్టెంట్ మేనేజర్ ట్రాఫిక్ గా విజయశ్రీ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఇక్కడ విధులు నిర్వహించిన అధికారి బదిలీ కావడంతో, వారి స్థానంలో విజయశ్రీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. భద్రాచలం డిపో పరిధిలో ప్రయాణికులకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడమే తన ప్రథమ ప్రాధాన్యత అని పేర్కొన్నారు. ముఖ్యంగా పుణ్యక్షేత్రమైన భద్రాద్రికి వచ్చే భక్తులకు, మారుమూల ప్రాంతాల ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా బస్సు సర్వీసులను పర్యవేక్షిస్తామని తెలిపారు. సంస్థ అభివృద్ధికి, ఆదాయ మార్గాల పెంపునకు సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతానని ఆమె వెల్లడించారు. విజయశ్రీ గారు బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా డిపో సిబ్బంది, కార్మిక సంఘాల నాయకులు ఆమెకు శుభాకాంక్షలు తెలియజేశారు.





# నెరవేరనున్న రావినూతల ఆళ్లపాడు రైతుల కల

- ఉప ముఖ్యమంత్రి చొరవతో మొదలైన రోడ్డు పనులు
- ఆనందంలో ఇరు గ్రామాల రైతులు
- డిప్యూటీ సీఎంకి కృతజ్ఞతలు

**బోనకల్,జవనరి08,(డీడీ9 వార్త):**

బోనకల్ మండల పరిధిలోని ఆళ్లపాడు రావినూతల గ్రామానికి 8 కోట్ల రూపాయలతో బీటి రోడ్డు నిర్మాణ పనులకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాలి దుర్గారావు,పిసిసి సభ్యులు పైడిపల్లి కిషోర్ బాబు, రావినూతల సర్పంచ్ భద్రు నాయక్ పాల్గొని కొబ్బరి కాయ కొట్టి పనులు ప్రారంభించారు.

ఎన్నో ఏళ్లుగా ఎదురు చూసిన ఈ రోడ్డు భట్టి విక్రమార్క చొరవతో సుగమం కానుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు, నేడు ఎన్నో ఏళ్ల రైతుల ఆకాంక్ష ఫలించినందుకు అందుకు నిధులు మంజూరు చేసిన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కు కృతజ్ఞతలు తెలిపారు,ఈ కార్యక్రమంలో బీసీ సెల్ మండల అధ్యక్షుడు కందుల పాపారావు,ఆళ్ళపాడు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుంగ రాములు మండల కమిటీ సభ్యుడు పారా వెంకట మోహన్ రావు తోటకూర వెంకటేశ్వరరావు మలాది లింగయ్య పారా శ్రీనివాస రావు,మరీదు వెంకటరావు,ఇరు గ్రామాల రైతులు కార్యకర్తలు ఉన్నారు.





# మేడారం రోడ్డు పనుల్లో అవినీతి తాండవం

- **కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం పట్టించుకోని అధికారగణం**
- **ధనార్జనే ధ్యేయంగా నాసిరక నిర్మాణం**
- **నాణ్యతలేని పనులపై పర్యవేక్షణేది?**
- **భయానకంగా మారిన భక్తుల కోసం నిర్మించిన రోడ్లు**

**ఏటూరునాగారం క్రైం, జనవరి 08,(డిడి9 వార్త ):**

ప్రపంచ ప్రఖ్యాత మేడారం సమ్మక్క-సారలమ్మ మహాజాతర కోసం భక్తుల సౌకర్యార్థం నిర్మిస్తున్న రోడ్ల పనుల్లో భారీ అవకతవకలు జరుగుతున్నాయా? అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. లక్షలాది రూపాయలు వెచ్చించి చేపట్టిన రోడ్ల నిర్మాణాలు నాణ్యతలేకుండా కళ్లెదుటే కూలిపోతున్నాయి అనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. రెడ్డుగుడెం రోడ్డు, గద్దెల ముందు ప్రాంతం, కొత్తూరు నుంచి నిర్మిస్తున్న ఈసీసీ రోడ్లు నాసిరకంగా ఉండటంతో, జాతరకు వచ్చే భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రధాన రహదారులపై భారీగా భక్తులు రాకపోకలు సాగిస్తున్నప్పటికీ, రోడ్ల స్థితి మాత్రం అధ్వాన్నంగా మారిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత శాఖల అధికారులు నాణ్యతపై రాజీపడకుండా పనులు చేయాలని కాంట్రాక్టర్లకు స్పష్టంగా చెప్పినప్పటికీ, కాంట్రాక్టర్లు అధికారుల ఆదేశాలను బేఖాతరు చేస్తూ ఇష్టానుసారంగా పనులు చేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. లక్షలాది ప్రజాధనం వెచ్చించినా, పనుల్లో మాత్రం నుర్లక్ష్యం, నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోందని భక్తులు మండిపడుతున్నారు. ఈ నాలుగు ప్రాంతాల్లో చేపట్టిన బీటీ రోడ్లలో ఒక్కటి కూడా నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా లేదని, రోడ్లను కళ్లారా చూసిన వారే చెబుతున్నారు. మహాజాతరకు ఇంకా కేవలం 20 రోజులే మిగిలి ఉండగా, లక్షలాది భక్తులు మేడారానికి తరలివస్తున్నారు. ఈ రోడ్లపై నడవాలంటేనే భక్తులు భయపడే పరిస్థితి నెలకొందని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నిత్యం పనుల పురోగతిపై ప్రశ్నిస్తున్నా, అధికారులు, కాంట్రాక్టర్లు చీమ కుట్టినట్లు కూడా స్పందించడంలేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మంత్రులు ఇచ్చిన ఆదేశాలను సైతం పట్టించుకోకుండా కాంట్రాక్టర్లు వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు మరింత తీవ్రతరం అవుతున్నాయి. ఈ పరిస్థితిపై జిల్లా కలెక్టర్ స్వయంగా దృష్టిసారించి, నాణ్యతలేని పనులను పరిశీలించి, బాధ్యులైన కాంట్రాక్టర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని భక్తులు, ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. భక్తుల భద్రతే ప్రథమ లక్ష్యమని చెప్పే పాలకులు, అధికారులు ఇప్పటికైనా స్పందిస్తారా? అన్న ప్రశ్నలు ప్రజల్లో ఉత్పన్నమవుతున్నాయి.

# మేడారంలో ఆకట్టుకుంటున్న గ్రామీణ జీవన శిల్పాలు... జాతరకు ప్రత్యేక శోభ

**ఏటూరునాగారం, డిడి9వార్త:**

ఆసియాలోనే అతిపెద్ద ఆదివాసీ గిరిజన జాతరగా గుర్తింపు పొందిన మేడారం సమ్మక్క-సారలమ్మ జాతరకు ఈసారి గ్రామీణ సంస్కృతిని ప్రతిబింబించే ప్రత్యేక శిల్ప సముదాయం మరింత ఆకర్షణగా నిలుస్తోంది. మేడారం పరిసరాల్లో ఏర్పాటు చేసిన ఈ శిల్పాలు భక్తులు, సందర్శకులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. శిల్ప సముదాయంలో మధ్యలో ఏర్పాటు చేసిన భారీ చెట్టు చుట్టూ సంప్రదాయ దుస్తుల్లో మహిళలు, రైతులు కనిపించే దృశ్యాలు గ్రామీణ జీవనానికి అద్దం పడుతున్నాయి. వ్యవసాయ పనిముట్లతో రైతులు, ఎద్దుల బండితో పొలానికి వెళ్తున్న రైతు రూపాలు ఆదివాసీ జీవనశైలి, వ్యవసాయ ఆధారిత సంస్కృతిని కళ్లకు కట్టినట్లు చూపిస్తున్నాయి. పక్షులు, ప్రకృతి అంశాలు కూడా శిల్పాల్లో భాగంగా ఉండటం ప్రత్యేక ఆకర్షణగా మారింది.ప్రతి రెండు సంవత్సరాలకు లక్షలాది మంది భక్తులు తరలివచ్చే మేడారం జాతరలో గిరిజనుల జీవన విధానం, వారి కష్టపడి పనిచేసే సంస్కృతి, ప్రకృతితో అనుబంధం వంటి అంశాలను నేటి తరానికి పరిచయం చేయాలనే ఉద్దేశంతో ఈ శిల్పాలను ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. జాతర సమయంలో మాత్రమే కాకుండా,అనంతరం కూడా ఈ శిల్పాలు మేడారానికి వచ్చిన సందర్శకులకు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి. భక్తులు, ప్రయాణికులు ఈ శిల్పాల వద్ద ఫోటోలు తీసుకుంటూ ఆనందం వ్యక్తం చేస్తున్నారు.మేడారం అభివృద్ధిలో భాగంగా ఇలాంటి కళా సౌందర్య కార్యక్రమాలు చేపట్టడం వల్ల ఆదివాసీ సంస్కృతి పరిరక్షణతో పాటు పర్యాటక అభివృద్ధికి కూడా దోహదపడుతుందని స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.జాతరకు వచ్చిన భక్తులకు ఆధ్యాత్మికతతో పాటు గ్రామ భారతీయం సజీవంగా కనిపించేలా ఈ శిల్పాలు నిలుస్తున్నాయని వారు చెబుతున్నారు.





# ఫిట్ కమిటీ సమావేశానికి ఎమ్మెల్యేను ఆహ్వానించిన యూనియన్ నాయకులు..

- **గని అభివృద్ధి,కార్మికుల భద్రత, ఉత్పత్తి వృద్ధి తదితర అంశాలపై ప్రధాన చర్చ..**

**మణుగూరు. జనవరి 8 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరులోని సింగరేణి ఓ సి 2 గనిలో 09. 01. 2026 వ తేదీన ఫిట్ కమిటీ సమావేశం జరుగనున్నందున ముఖ్య అతిథిగా హాజరు కావాలని పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ను ఆహ్వానించారు.



గురువారం నాడు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయనను కలిసి ఈ సమావేశంలో పాల్గొనవలసిందిగా ఆహ్వానించారు. ఈ సమావేశంలో ఓసి 2 గని అభివృద్ధి,కార్మికుల భద్రత, ఉత్పత్తి పెంపు, కార్మిక సంక్షేమ అంశాలపై విస్తృతంగా చర్చించనున్నారు.కార్మికవర్గ హితాన్ని దృష్టిలో ఉంచుకుని నిర్వహించబడుతున్న ఈ సమావేశం ప్రాధాన్యతను సంతరించుకుంటుంది అని వారు పేర్కొన్నారు. ఎమ్మెల్యేను ఆహ్వానించిన వారిలో ఐ ఎన్ టి యు సి జనరల్ సెక్రటరీ త్యాగరాజన్, ఐ ఎన్ టి యు సి వైస్ ప్రెసిడెంట్ కృష్ణంరాజు, ఐ ఎన్ టి యు సి రాష్ట్ర నాయకులు సామా,శ్రీనివాసరెడ్డి. తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 12న నేతకాని హక్కుల పోరుబాట

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**



ఏజెన్సీ నేతకానికి ఏజెన్సీలో సర్వ హక్కుల సాధనకై జనవరి 12 వ తేదీన ఉదయం 10 గంటలకు ఏజెన్సీ నేతకాని హక్కుల పోరు బాట పేరుతో ములుగు జిల్లా కేంద్ర నడి బొడ్డున నిరసన కార్యక్రమం చేపడుతున్నట్లు ఆ సంఘం నాయకులు జముడ రాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఏజెన్సీలోని ఏజెన్సీ నేతకాని కులస్తులకు భూమి పై భుక్తి కై విముక్తి కల్పించాలని, ఏజెన్సీ చట్టాలు వర్తింపజేయాలని, ఏజెన్సీ నేతకాని అభివృద్ధి సంస్థ ఏర్పాటు చేయాలని కోరుతూ నేతకాని కులస్తుల ఐక్యతతో కుల సంఘాలకు అతీతంగా జనవరి 12 వ తారీకు నాడు ములుగు జిల్లా కేంద్రంలో గాంధీ విగ్రహం వద్ద జై నేతకాని నినాదాలతో నిరసన కార్యక్రమం చేపట్టడం జరుగుతుంది. అనంతరం ములుగు ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి వర్యులు ధనసరి అనసూయ సీతక్క క్యాంపు కార్యాలయం కు ర్యాలీగా బయలుదేరి కార్యాలయంలో ఏజెన్సీ లో నేతకాని కులానికి సర్వ హక్కులు కల్పించాలని వినతిపత్రం సమర్పణ. నేతకాని కులస్థులందరూ హక్కుల సాధనకై మేము సైతం అంటూ ఈ నిరసన కార్యక్రమానికి కదిలి రావాలని పిలుపునిస్తున్నాను.

అనంతరం పోడు భూములకు దరఖాస్తు పెట్టుకునేవాళ్లు ఉంటే పెట్టుకోవచ్చు. పోడు భూముల పట్టాల కొరకు, మరియు ఇందిరమ్మ ఇండ్ల కొరకు కూడా ప్రింటింగ్ దరఖాస్తులు రెడీ చేయబడ్డాయి. ములుగు ఎమ్మెల్యే కార్యాలయంలో దరఖాస్తు పెట్టుకోవాలని అనుకునే వాళ్ళు పెట్టుకోవాలని ఆధార్ కార్డ్ జిరాక్స్ తో పెట్టుకోవాలని విన్నవిస్తున్నామని అన్నారు.



# టి. పి. టి. ఎఫ్. క్యాలండర్ ఆవిష్కరణ

- **విద్యార్థులకు నాణ్యమైన బోధన టిపిటిఎఫ్ లక్ష్యం**
- **మండల అధ్యక్షులు టి. రామకృష్ణ**

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

వెంకటాపూర్ మండలం తెలంగాణ టీచర్స్ ప్రొగ్రెసివ్ ఫెడరేషన్ (టి. పి. టి. ఎఫ్)అధ్యక్షులు తిప్పన బోయిన రామకృష్ణ అధ్యక్షతన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లక్ష్మీదేవిపేటలో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బండి సురేష్ చేతుల మీదుగా నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది.ఈ సందర్భంగా టి. పి. టి. ఎఫ్ అధ్యక్షులు రామకృష్ణ మాట్లాడుతు విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలనే దృఢ సంకల్పంతో ప్రభుత్వం ముందుకు పోతున్నది. ఇట్టి విషయంలో నేడు యావత్ ఉపాధ్యాయ లోకం మరియు విద్యార్థుల తల్లిదండ్రులు కూడా సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి నేడు ఉపాధ్యాయులు కట్టుబడి ఉండి, తమ శక్తి మేర కృషి చేస్తున్నారు. కాబట్టి ఉపాధ్యాయుల న్యాయమైన కోర్కెలు తీర్చడంలో కూడా తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ కనపరచాలని ఈ నూతన సంవత్సరంలో ఉపాధ్యాయ సమస్యలన్నీ నెరవేరుతాయని ఆశిద్దాం అని అన్నారు.ఈ కార్యక్రమాంలో ఉపాధ్యాయులు పుల్లూరి పద్మ, బొళ్ళ సుధాకర్, కొండ్లె కృష్ణమూర్తి, రాయబారపు దీప్తి, తౌటం స్వర్ణలత, సూత్రాల రవి, పెండ్యాల సలేంద్రం, కొత్తపెల్లి ఆనందం పాల్గన్నారు.

# శ్రీపాద కాలనీలో మెగా క్రికెట్ టోర్నమెంట్ 'సంక్రాంతి కప్' ప్రారంభం



**మంథని, జనవరి 08 (డిడి–9 వార్త):**

శ్రీపాద కాలనీలో నిర్వహించిన మెగా క్రికెట్ టోర్నమెంట్ 'సంక్రాంతి కప్' ను మాజీ జెడ్పిటిసి, కాంగ్రెస్ నాయకులు మూల సరోజన పురుషోత్తం రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి స్టేట్ ఎలక్ట్రిసిటీ బోర్డ్ మెంబర్ శశి భూషణ్ కాచే, కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ గుండా పాపారావు, మాజీ వార్డ్ మెంబర్ ఆకుల శ్రీనివాస్, ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షుడు మంథని సత్యం, పేరవేన లింగయ్య యాదవ్, విద్యార్థి జేఏసీ నాయకులు బెజ్జంకి డిగంబర్, బండారి సమ్మయ్య, అక్కపాక సది, మిడివెల్లి చిన్నతో పాటు పలువురు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ క్రీడలు శారీరక దృఢత్వానికి ఎంతగానో దోహదపడతాయని, చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని యువతను ప్రోత్సహించారు. భారతదేశంలో క్రికెట్‌కు విశేషమైన ప్రాధాన్యత ఉందని, సచిన్ టెండూల్కర్, విరాట్ కోహ్లీ లాంటి గొప్ప క్రీడాకారులుగా ఎదగాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు.

# అంగన్వాడీ సెంటర్‌ను సందర్శించిన పన్నూర్ గ్రామ సర్పంచ్ చిందం మహేష్



**మంథని, జనవరి 08 (డిడి 9 వార్త)**

రామగిరి మండలం పన్నూర్ గ్రామ పంచాయితీ పరిధిలోని వకీల్‌పల్లె ప్లాట్స్‌లో ఉన్న అంగన్వాడీ సెంటర్ నెంబర్-2ను పన్నూర్ గ్రామ సర్పంచ్ చిందం మహేష్ సందర్శించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రంలో అందుతున్న సేవలపై వివరాలు తెలుసుకొని, చిన్నారులకు అందుతున్న పోషకాహారం, విద్యా కార్యక్రమాలను పరిశీలించారు. అంగన్వాడీ టీచర్ ఎం. స్వరూప సర్పంచ్ చిందం మహేష్‌ను మర్యాదపూర్వకంగా సన్మానించారు. సర్పంచ్ మాట్లాడుతూ చిన్నారుల భవిష్యత్ బలంగా ఉండాలంటే అంగన్వాడీ కేంద్రాల పాత్ర అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి చిన్నారికి అందేలా అధికారులు, సిబ్బంది సమన్వయంతో కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ ఆయా, వార్డు నెంబర్ మోత్కూరి సప్న, వకీల్‌పల్లె ప్లాట్స్‌కు చెందిన ప్రజలు పాల్గొని సర్పంచ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

# లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో సప్తహ మహోత్సవంలో

## పాల్గొన్న మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్



**మంథని, జనవరి 08 (డిడి 9 వార్త)**

రామగిరి మండలం సుందిళ్ల గ్రామంలోని ప్రసిద్ధ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో నిర్వహించిన సప్తహ మహోత్సవ వేడుకల్లో మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవాలయ చైర్మన్ కొరకొప్పుల సత్యనారాయణ గౌడ్, సుందిళ్ల గ్రామ సర్పంచ్ ముస్కుల నరేందర్ రెడ్డి కలిసి తొట్ల తిరుపతి యాదవ్‌ను శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఈ సప్తహ మహోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు, హోమాలు, అభిషేకాలు, ధార్మిక కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి.

లక్ష్మీనరసింహస్వామి ఆశీస్సులతో మంథని నియోజకవర్గ ప్రజలందరికీ శాంతి, ఆరోగ్యం, సుభిక్షం కలగాలని తొట్ల తిరుపతి యాదవ్ ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ శ్రేయోభిలాషులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమానికి ఘనత చేకూర్చారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

- **సర్పంచ్ మామిడి శెట్టి సుగుణ**



**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని వెంకటాపూర్ సర్పంచ్ మామిడి శెట్టి సుగుణ అన్నారు. గురువారం రోజున ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. సర్పంచ్ సుగుణ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ఎక్కువ మంది పేద విద్యార్థులు ఉంటారని విద్యార్థులకు పౌష్టిక ఆహారాన్ని అందించాలని అన్నారు.విద్యార్థులకు రోజు వారి పాఠశాల మెనూ ఆధారంగా ఆహార నాణ్యత సరిగా అందుతున్నాయా లేదా అని విద్యార్థుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజన సిబ్బందిని వంట కూరలను మంచిగా వండాలని హెచ్చరించారు. విద్యార్థులు చదువు తో పాటు క్రీడల్లో రాణించాలని అన్నారు.విద్యార్థులకు క్రీడా సామగ్రి ని అంద జేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాజు, ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షుడు మామిడి శెట్టి కోటి,మాజీ యస్ యం సి చై ర్మన్ చీకుర్తి రమేష్ , వార్డు మెంబర్లు బానోతు సునీల్ గవాస్కర్,నల్ల కోటి,కాంగ్రెస్ మండల నాయకులు జాకీర్, అన్నేవెన శ్రావణ్, మిలుకురి యుగేందర్,బుస్సా గణేశ్, బానోతు రాజేందర్ తదితరలు పాల్గొన్నారు.



# నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన బూర్గంపాడు ఐ సి డి ఎస్ అధికారులు..

- **మహిళా, శిశు సంక్షేమంలో ఐ సి డి ఎస్ సిబ్బంది సేవలు ప్రశంసనీయమన్న ఎమ్మెల్యే పాయం..**

**మణుగూరు. జనవరి 8 (డి డి 9వార్త)**

భద్రాద్రి జిల్లా, మణుగూరు పట్టణం లోగల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజాభవన్ నందు గురువారం నాడు బూర్గంపాడు ఐసిడిఎస్ విభాగానికి చెందిన అధికారులు నూతన సంవత్సరం సందర్భంగా పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ను మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... ప్రజల సంక్షేమం, మహిళా శిశు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలలో ఐసిడిఎస్ సిబ్బంది చేస్తున్న సేవలను ప్రశంసిస్తూ,భవిష్యత్ లోనూ ఇదే చిత్తశుద్ధి,నిబద్ధతతో పని చేయాలని సూచించారు.అనంతరం నూతన సంవత్సరంలో అందరికీ ఆరోగ్యం ,విజయాలు చేకూరాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ బూర్గంపాడు సిడిపిఓ శ్రీమతి కె. రేవతి,సూపర్వైజర్ కె. ధనలక్ష్మి, డిఓ లు ఎస్.సక్కుబాయి, బి.స్వరాజ్యం, జె.స్వప్న, వై. సావిత్రి తదితరులు పాల్గొన్నారు.



# సెంటినరీకాలనీ పోస్టాపీసు ఎత్తి వేస్తే ఆందోళనలు తప్పవు

- **స్థానిక ప్రజాప్రతినిధుల హెచ్చరిక**

**మంథని, జనవరి 08(డిడి 9 వార్త);**

సెంటినరీ కాలనీ లోని పోస్టాపీసును ఎత్తి వేస్తే ఆందోళనలు తప్పవని స్థానిక ప్రజాప్రతినిధులు హెచ్చరించారు. సెంటినరీ కాలనీ సింగరేణి క్వార్టర్ లలో ఉన్న పోస్టాపీసు ను ఎత్తివేయవద్దని స్థానిక సర్పంచులు పల్లె ప్రతిమపివీరావు(రత్నాపూర్), చిందం మహేష్(పన్నూరు), బీజేపీ సీనియర్ నాయకులు మొలుమూరి శ్రీనివాస్ కోరారు. దీనికి తోడు ఈ పోస్టాపీసు కు విద్యుత్ లేక జనరేటర్ పనిచేయక వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు ఎదురుకొంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పన్నూరు గ్రామానికి చెందిన తడక శ్రీను అనే వ్యక్తి తల్లికి రూ.లక్ష కు పైగా చెల్లించకుండా ఇబ్బందులు చేయడంపై వారు ఆగ్రహం వెళ్లబుచ్చారు. ఈ ప్రాంతంలో పోస్టాపీసు బాధితులందరికీ తక్షణమే డబ్బులు చెల్లించాలని అన్నారు. ఈ పోస్టాపీసు లో ఇందిరమ్మ గృహాల బిల్లులు, పెన్షన్ లు, సింగరేణి ఉద్యోగులు కేంద్ర ప్రభుత్వ పథకాలు సంబంధించి 5 వేల ఖాతాలు ఉన్నాయని అన్నారు. ఈ సందర్భంగా వారు పోస్టాపీసు ముందు ఆందోళన చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బాద్రపు ప్రవళికప్రశాంత్, వార్డు మెంబర్లు తన్నీరు ప్రదీప్, పున్నం మణితేజ, పెగడ పూర్ణచందర్, శ్రీనివాస్, పాల్గొన్నారు.

# దుండగులను కఠినంగా శిక్షించాలి

**చిట్యాల జనవరి 8 (డిడి 9 న్యూస్ )**

అంబేద్కర్ చిత్రపటాన్ని తగలబెట్టిన దుండగులను కఠినంగా శిక్షించాలని అంబేద్కర్ సంఘ నాయకులు డిమాండ్ చేశారు. మధ్యప్రదేశ్ లో అంబేద్కర్ చిత్రపటాన్ని తగలబెట్టడాన్ని నిరసిస్తూ గురువారం నాడు మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పుల్ల మల్లయ్య పాల్గొని మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికై పాటుపడిన అంబేద్కర్ చిత్రపటాన్ని తగలబెట్టిన మోహిత్ శర్మ అతడి అనుచరులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే దేశద్రోహి కింద కేసు నమోదు చేసి అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకోనట్లయితే దళిత సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్



యువజన సంఘం మండల ప్రచార కార్యదర్శి కట్కూరి రాజు,నాయకులు గురుకుంట్ల కిరణ్,తిరుపతి కట్కూరి రాజేందర్, కలికోట పోషాలు తదితరులు పాల్గొన్నారు.

# పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడిగా క్యాతం సతీష్

**భూపాలపల్లి జనవరి 8 ( డి డి 9 వార్త )**

భూపాలపల్లి జిల్లా కేంద్రంలో జరిగిన పద్మశాలి కుల సంఘం జిల్లా స్థాయి సమావేశంలో జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా క్యాతం సతీష్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా బిమనాదుని సత్యనారాయణ, గౌరవ అధ్యక్షులు గా గొనే బాస్కర్, భాగవతం బిక్షపతి లను ఎన్నుకున్నారు.

ఈ సమావేశానికి తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షుడు కామార్థపు మురళి, ప్రధాన కార్యదర్శి రాచెర్ల రామ్చందర్ రావు, రాష్ట్ర యువజన సంఘం అధ్యక్షుడు అంబటి శ్రీనివాస్, భారత పద్మశాలి సంఘం ఉపాధ్యక్షుడు గుండు ప్రభాకర్, వరంగల్ జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ సాంబార్ సాంబారావు, ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లాలో ఎన్నికైన 32 మంది పాలకవర్గ సభ్యులను ఘనం గా సన్మానించారు.ఈ సందర్భంగా కొండా లక్ష్మణ్ బాపూజీ,జయశంకర్, అంబేద్కర్ విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు . ఈ సందర్భంగా క్యాతం సతీష్ కుమార్ మాట్లాడుతూ పద్మశాలి కుల సంఘం అధ్యక్ష పదవి గౌరవం కంటే బాధ్యత అని, విద్య,



ఉపాధి, సంక్షేమ రంగాల్లో ప్రతి పద్మశాలి కుటుంబానికి అండగా నిలవడమే తన లక్ష్యమని తెలిపారు. అలాగే తెలంగాణ ఉద్యమ మార్గదర్శి కొండ లక్ష్మణ్ బాపుజీ గారిని స్మరించుకుంటూ, ఆయన ఆశయాలను కొనసాగిస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కుల సంఘం నాయకులు, పెద్దలు, పాల్గొన్నారు.

# రహదారి భద్రతపై విద్యార్థులకు అవగాహన

**భూపాలపల్లి జనవరి 8 ( డిడి 9 వార్త )**

రహదారి భద్రతా వారోత్సవాల సందర్భంగా గురువారం మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల పాఠశాలలో రవాణా శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో రహదారి భద్రతా నియమాలు, ట్రాఫిక్ సంకేతాల ప్రాముఖ్యత, హెల్మెట్, సీటుబెల్ట్ వినియోగం అవసరం తదితర అంశాలపై విద్యార్థులకు వివరించారు. రహదారి ప్రమాదాల



నివారణలో ప్రతి ఒక్కరి బాధ్యత ఎంతో ముఖ్యమని రవాణా అధికారి మహమ్మద్ సంధాని విద్యార్థులకు తెలియజేశారు. అవగాహన కార్యక్రమంలో భాగంగా రహదారి భద్రత అంశంపై విద్యార్థులతో ముగ్గుల పోటీలు నిర్వహించగా, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ పోటీలు విద్యార్థుల్లో రహదారి భద్రతపై అవగాహన పెంపొందించేందుకు దోహదపడ్డాయని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో రవాణా శాఖ ఏఎంవిఐ సుందర్ లాల్, పరిపాలన అధికారి రత్న సాయి చంద్ర, పాఠశాల ప్రిన్సిపాల్ స్వప్న, పాఠశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా లూయిస్ బ్రెయిలీ జయంతి

**భూపాలపల్లి జనవరి 8 ( డిడి 9 వార్త )**

లూయిస్ బ్రెయిలీ 207వ జయంతి వేడుకలను గురువారం నాడు ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రం లోని హెచ్ఎంఆర్డిఎస్ కేంద్రంలో నిర్వహించిన ఈ కార్యక్రమం లో జిల్లా అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, లూయిస్ బ్రెయిలీ అంధుల జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయుడని అన్నారు. బ్రెయిలి లిపిని కనుగొని మొదటగా ఉన్న 12 చుక్కల బ్రెయిల్ లిపిని ఆరు చుక్కలుగా సరళీకృతం చేసి ప్రపంచవ్యాప్తంగా అంధులకు చదువు, జ్ఞానం అందించిన మహోన్నత వ్యక్తిగా లూయిస్ బ్రెయిలీ నిలిచారని తెలిపారు. ఆయన అంధులకే కాకుండా సమాజమంతటికీ ఆదర్శప్రాయుడని పేర్కొన్నారు.జిల్లా సంక్షేమ అధికారి మల్లీశ్వరి మాట్లాడుతూ,లూయిస్ బ్రెయిలీ ఆవిష్కరణ అంధుల జీవితాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చిందని అన్నారు.ఈ కార్యక్రమంలో హెచ్ఎంఆర్డిఎస్ కేంద్ర నిర్వాహకులు రజిత,రాజయ్య



లతో జిల్లా మహిళా,శిశు సంక్షేమ శాఖ సిబ్బంది అర్జున్, క్రిష్ణ, సురేష్ హెచ్ఎంఆర్డిఎస్ సిబ్బంది,పిల్లలు పాల్గొన్నారు.



## పార్థివ దేహానికి నివాళులు అర్పించిన మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్

**మంథని, జనవరి 08 (డిడి 9 వార్త)**

కమాన్పూర్ మండలం జూలపల్లి గ్రామం ఆదర్శ్ నగర్‌కు చెందిన వాణి స్కూల్ పీటీ బొద్దుల తిరుపతి, జేఎన్టీయూహెచ్ లో విధులు నిర్వహిస్తున్న రవి తల్లి అకాలంగా మృతి చెందారు. వారి పార్థివ దేహానికి మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఈ దుర్ఘటన పట్ల ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## సర్పంచ్, ఉపసర్పంచ్ ని సన్మానించిన రిటైర్డ్ డిపిఎంఓ

**మంథని, జనవరి 08 (డిడి 9 వార్త);**

రామగిరి మండలం రత్నాపూర్ నూతన సర్పంచ్ పల్లె ప్రతిమపివీ రావు, ఉపసర్పంచ్ బాద్రపు ప్రవళికప్రశాంత్ లను రిటైర్డ్ డిప్యూటీ పారా మెడికల్ ఆఫీసర్ (డిపిఎంఓ) కొప్పుల తిరుపతిరావుజయలక్ష్మి దంపతులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఇటీవల ఎన్నికల



లో వీరిద్దరు గెలుపొందడం పట్ల ఆయన అభినందనలు తెలిపారు. గ్రామానికి మరింత సేవలు చేయాలనీ కోరారు.



## స్థానికంగా ఉండని వారిని ఓటర్ జాబితా నుండి తొలగించండి

- **తాహసీల్దార్ పర్నంది సుమన్**

**మంథని, జనవరి 08 (డిడి 9 వార్త);**

స్థానికంగా నివాసం ఉండని వారిని ఓటర్ జాబితా నుండి తొలగించాలని తాహసీల్దార్ పర్నంది సుమన్ సూచించారు. రామగిరి మండలం రత్నాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో ఓటర్ జాబితాకేంద్ర ఎలక్షన్ కమిషన్ నిబంధనలను సరిగ్గా నిర్వహిస్తున్నారా! లేదా! అని పరిశీలించారు. ఆయా గ్రామాలలో ఓటర్ లిస్టు లో డబుల్ పేర్లు ఉన్న, మృతి చెందిన, స్థానికంగా ఉండకపోయినా వారి పేర్లు తొలగించాలన్నారు. 2002 లో ఓటర్ లిస్టులో పేరు ఉండి, ప్రస్తుతము 2025 లో పేర్లు ఎలా ఉన్నాయో పరిశీలించాలని ఆయన కోరారు. బీ.ఎల్.ఓ లు ఓటర్ లిస్టును క్షుణంగా పరిశీలించాలని సూచించారు. ఈయన వెంట డిప్యూటీ తహసీల్దార్ యజ్ఞంభట్ల మానస, పంచాయతీ కార్యదర్శి గంగుల సంతోష్, కారోబార్ కొండపర్తి శ్రీనివాస్ ఉన్నారు.




# బయ్యారంలో క్రీడాజ్యోతిని ప్రారంభించిన ఎంపిడిఓ

**డిడి 9 వార్త మహబూబాబాద్ జిల్లా బ్యూరో (బయ్యారం) జనవరి 8:**

గ్రామీణ క్రీడాకారుల్లో నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు సీఎం కప్ దోహద పడుతుందని ఎంపిడిఓ దీపిక

అన్నారు.గురువారం ఎంపిడిఓ కార్యాలయం నుంచి మెయిన్ రోడ్డు వరకు నిర్వహించిన సీఎం కప్ క్రీడా జ్యోతి ర్యాలీని డిఎస్ఓ జ్యోతితో కలిసి ఎంపీడీవో దీపిక ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి కలెక్టర్ క్రీడాజ్యోతిని వెలిగించి ర్యాలీని ప్రారంభించారని ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నవంబర్ మొదటివారంలో సీఎం కప్ క్రీడాపోటీలు గ్రామ,మండల,జిల్లా స్థాయిలో నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లా స్థాయిల్లో గెలుపొందిన క్రీడాకారులతో హైదరాబాద్‌లో రాష్ట్రస్థాయి క్రీడలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. మండల విద్యాధికారి దేవేంద్ర చారి మాట్లాడుతూ క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై తిరుపతి,ఎంపీఓ చంద్ర మోహన్,పీజీహెచ్ఎం లక్ష్మణరావు,పిడీలు సునీత,అరుణ,కోచ్ లు కుమారస్వామి,రాంబాబు,దాక్షి. విలేజ్ సెక్రెటరీ పాల్గొన్నారు.




# మీడియా మిత్రులకు నమస్కారం

- **యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి**
- **-చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్,**
- **డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బానోత్ స్వామి దాస్**

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

ప్రతి ఒక్కరు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని

చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్,

డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బానోత్ స్వామి దాస్ పేర్కొన్నారు. జాతీయ, రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థల ఆదేశాలను అనుసరించి, ములుగు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ అధ్యర్యంలో నేషనల్ యూత్ డే ప్రోగ్రాంలో భాగంగా ములుగు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిదిగా చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్ , డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బానోత్ స్వామి దాస్ పాల్గొని మాట్లాడారు. యువత మాదక ద్రవ్యాలకు, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, రాబోయే రోజులలో మన దేశ భవిష్యత్తు యువత చేతులలో ఉందని, కష్టపడి చదివి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని అన్నారు. అలాగే మోటర్ వెహికల్ చట్టం గురించి, పోక్సో చట్టం గురించి వివరించారు. ఉచిత న్యాయ సహాయానికి టోల్ ఫ్రీ నెంబర్ 15100 కి కాల్ చెయ్యాలని కోరారు.ఈ కార్యక్రమం లో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కె. మల్లేశం, వైస్ ప్రిన్సిపాల్ బి. బాలయ్య, యాంటీ డ్రగ్స్ కమిటీ కన్వినర్ అనిల్ కుమార్, ప్రొఫెషర్ పి. ఉదయశ్రీ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.





# లేడీస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా బొమ్మల కొలువు వేడుకలు

**మంథని, జనవరి 08 (డిడి 9 వార్త)**

సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాల లేడీస్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక సీఎస్‌సీఓఏ క్లబ్‌లో బొమ్మల కొలువు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రామగుండం-3 ఏరియా సేవా, లేడీస్ క్లబ్ మాజీ అధ్యక్షులు అలివేణి సుధాకర రావు, వెంకటలక్ష్మి నాగేశ్వర రావు అధ్యక్షత వహించారు.

ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా డైరెక్టర్ ఆపరేషన్స్ సతీమణి మాలతి - ఎల్వీ సూర్యనారాయణ, డైరెక్టర్ ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్ సతీమణి విజయలక్ష్మి - వెంకటేశ్వర్లు, డైరెక్టర్ ఈ అండ్ ఎం సతీమణి పద్మ - తిరుమల రావు హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగు ప్రజల సంప్రదాయంగా కొనసాగుతున్న బొమ్మల కొలువు వేడుకలు ఇప్పటికీ అదే ఉత్సాహంతో నిర్వహించుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఇది పూర్వీకులు అందించిన గొప్ప సంప్రదాయమని, భవిష్యత్ తరాలకు అందజేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. సంప్రదాయాలు, సంస్కృతి కొనసాగితే సమాజం సన్మార్గంలో ముందుకు సాగుతుందన్నారు.

ఈ ఏడాది ప్రత్యేకంగా ప్రకృతి సోయగాల నడుమ శ్రీరాముని నేపథ్యంతో రూపొందించిన బొమ్మల కొలువు అందరినీ ఆకట్టుకుంది. రామాయణ ఘట్టాలు, అష్టలక్ష్ములు, ఆదివరాహ స్వామి, లక్ష్మీనరసింహ స్వామి, వినాయకుడు, కృష్ణుడు తదితర దేవీదేవతల విగ్రహాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. క్లబ్ పరిసరాలలో వేసిన రంగవల్లులు, పల్లె జీవన విధానాన్ని ప్రతిబింబించే ఏర్పాట్లు సందర్శకులను ఆకట్టుకున్నాయి.

పర్యావరణ పరిరక్షణ, వన్యప్రాణుల సంరక్షణ అంశాలతో ఏర్పాటు చేసిన బొమ్మలు ప్రజలకు అవగాహన కల్పించేలా ఉన్నాయి. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో లేడీస్ క్లబ్ సభ్యులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు.

ఈ కార్యక్రమానికి రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ ఎస్. మధుసూదన్, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు, రామగుండం-3 ఏరియా మాజీ జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు హాజరై బొమ్మల కొలువును వీక్షించారు. సాంస్కృతిక సంప్రదాయాలను ఈ విధంగా ప్రజలకు చేరువ చేయడం అభినందనీయమని వారు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఆర్జీ-1, 2, భూపాలపల్లి ఏరియాల సేవా, లేడీస్ అధ్యక్షులు అనిత లలిత్ కుమార్, వనజా వెంకటయ్య, సునీత రాజేశ్వర్ రెడ్డి, లేడీస్ క్లబ్ కమిటీ సభ్యులు హరిత, లావణ్య, నిఖిత, కోమలి, శైలజ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# అడవి నరికివేతపై ఆదివాసీలు ఏకం కావాలి

- **రేణుక అక్షరమండలి అధ్యక్షురాలు పూణెం సరోజ**

**మణుగూరు, జనవరి, డిడి9వార్త**

అడవిని అమ్ముకునే విధానానికి అడ్డుకట్ట వేయాలని ఆదివాసీలు ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందని రేణుక అక్షర మహిళా మండలి అధ్యక్షురాలు పూనెం సరోజ పిలుపునిచ్చారు. పోడు భూముల పేరుతో ఆదివాసీలను వేధిస్తూ, అమాయక గిరిజనులను మానసికంగా హింసిస్తున్న అటవీ అధికారుల దౌర్జన్యానికి వ్యతిరేకంగా ఉద్యమం చేయాలని ఆమె కోరారు.

గుట్టమల్లారం అటవీ భూమిలో వేలాది చెట్లను నరికి ఫోర్‌లైన్ రోడ్లు వేసి లక్షల్లో లంచాలు తీసుకున్నారని, ఇసుక ర్యాంప్‌లకు దారులు వేసి అక్రమాలకు రాజమార్గం వేశారని ఆరోపించారు. వెన్నెల జలపాతం వద్ద సదుపాయాలు లేకుండానే స్వప్న జలపాతం పేరుతో ప్రజలను మోసం చేస్తున్నారని పేర్కొన్నారు.

అటవీ భూముల నరికివేత, అక్రమ రోడ్లు, ఫారెస్ట్ భూములకు పట్టాలపై నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్‌కు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. నిరుపేద గిరిజనులకు ఖాళీ భూములు పంచే వరకు పోరాటం కొనసాగుతుందని, అవసరమైతే ఫారెస్ట్ డివిజనల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.



# ట్రినిటీ డిగ్రీ కళాశాలలో వివేకానంద జయంతి వేడుకలు

- **యువత దేశాభివృద్ధికి ముందుండాలి: వక్తల పిలుపు**

**పెద్దపల్లి బ్యూరో, జనవరి 08 (డిడి9 వార్త):**

స్థానిక మార్కండేయ కాలనీ, గోదావరిఖనిలోని ట్రినిటీ డిగ్రీ కళాశాలలో నేషనల్ యూత్ ప్రాజెక్ట్ (ఎన్‌వైపీ) బాధ్యులు యాదవ రాజు ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేశ సమైక్యత కోసం స్వామి వివేకానందుడు చేసిన కృషి, ఆయన పట్టుదల, ఏకాగ్రతపై ప్రసంగాలు నిర్వహించారు. ప్రతి భారతీయుడు దేశభక్తునిగా తన వంతు బాధ్యతను ఎలా నిర్వర్తించాలో వివేకానందుని జీవితం ద్వారా వివరించారు.

ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు మంథని శ్రీనివాస్ మాట్లాడుతూ..., ప్రతి ఒక్కరూ స్వామి వివేకానందుని స్ఫూర్తిగా తీసుకొని వ్యక్తిగత అభివృద్ధితో పాటు దేశాభివృద్ధిలో కూడా తమ పాత్రను నిర్వర్తించాలని తెలిపారు.

కళాశాల జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) అధికారి తాజుద్దీన్ బాబా మాట్లాడుతూ... ప్రతి విద్యార్థి వివేకానందుని జీవితం నుంచి స్ఫూర్తి పొంది సమాజ హితం కోసం సేవాభావంతో ముందుకు రావాలని, దేశం కోసం ఏ త్యాగానికైనా సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. భారతదేశం ప్రపంచంలోనే గర్వించదగిన స్థాయికి ఎదగాలంటే యువత బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు.




ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# రోడ్డు, ఫైర్ సేఫ్టీ నిబంధనలను ప్రతి ఒక్కరు పాటించాలి: ఆర్టీవో జైపాల్ రెడ్డి

**డిడి 9 వార్త మహబూబాబాద్ జిల్లా బ్యూరో జనవరి 8:**

రోడ్డు, వైర్ సేఫ్టీ నిబంధనలను ప్రతి ఒక్కరూ పాటించాలని ఆర్టీవో జైపాల్ రెడ్డి అన్నారు.రోడ్డు,భద్రత మహోత్సవాల సందర్భంగా గురువారం మహబూబాబాద్ లోని ఫాతిమా హైస్కూల్లో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సాయి చరణ్ అధ్యక్షతన ప్రైవేటు పాఠశాలల వాహనలు ,ఆటో డ్రైవర్స్,కు వైద్య పరీక్షలు చేశారు. అనంతరం రోడ్డు, ఫైర్ భద్రతలపై అవగాహన సమీక్షా సదస్సు ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్టీవో జైపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక వాహన డ్రైవర్ ట్రాఫిక్ రూల్స్ ను పక్కాగా పాటించాలని, జీబ్రా క్రాసింగ్, ట్రాఫిక్ సిగ్నల్స్, పాటిస్తూ, వాహనాల ఓవర్టేక్ చేసే సమయంలో నిబంధనలు పాటించాలని,ప్రతి ఒక డ్రైవర్ తన ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించి



చర్యలు తీసుకోవాలని,డ్రైవింగ్ చేసే క్రమంలో మొబైల్ ఫోన్ వినియోగించరాదని, టు వీలర్ వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, ఇతర హెవీ వెహికల్స్ నడిపే డ్రైవర్స్ సీట్ బెల్ట్ ధరించి వాహనం నడపాలని సూచించారు. పాఠశాలల వాహనాలను క్రమం తప్పకుండా ఫిట్నెస్ ఉండే విధంగా నిత్యం తనిఖీలు చేసుకోవాలన్నారు.

వాహనాలలో ఫైర్ సేఫ్టీ పరికరాలను ఎప్పటికీ సిద్ధంగా ఉంచుకోవాలని అనుకోని పరిస్థితులలో అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు సమయస్ఫూర్తితో వ్యవహరించి అగ్ని ప్రమాదాలను నివారించాలని అన్నారు. మైనర్ పిల్లలకు వాహనాలు ఎట్టి పరిస్థితులలో ఇవ్వరాదని, లైసెన్సు లేకుండా వాహనం నడపకూడదని సూచించారు.ప్రభుత్వం రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్య లు తీసుకుని పకడ్బందీగా తనిఖీలు నిర్వహిస్తుందని ఈ మాసంలో స్పెషల్ డ్రైవ్ ద్వారా డ్రైవర్లకు వాహనదారులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగానే లయన్స్ క్లబ్ వారి సౌజన్యంతో ఈరోజు డ్రైవర్లకి కంటి పరీక్షలు, బీపీ, షుగర్ ఇతర వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేసామని అన్నారు.కార్యక్రమంలో పాల్గొన్న అతిథులు ఫైర్ సేఫ్టీ వైద్యం ఆరోగ్యం రోడ్డు భద్రత ట్రాఫిక్ రూల్స్ తదితర అంశాలపై హాజరైన డ్రైవర్లకు క్లుప్తంగా వివరించారు.

సమావేశం అనంతరం కార్యక్రమానికి హాజరైన డ్రైవర్లు, వైద్య సిబ్బందికి ప్రజలకు ఫైర్ సేఫ్టీ పై మాక్ డ్రిల్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఫైర్ అధికారి టీ .మోహన్ రావు, డిపిఆర్ఓ పి.రాజేంద్రప్రసాద్, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వెంకట్ రెడ్డి,సాయి చరణ్, ట్రాఫిక్ ఎస్ఐ అరుణ్ కుమార్, వైద్యాధికారులు, డాక్టర్ మౌనిక, డాక్టర్ నర్మద, డ్రైవర్లు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఇండ్ల నిర్మాణం లో మొదటి స్తానం లో ఉండాలి

**భూపాలపల్లి జనవరి 8( డి డి 9వార్త )**

రెండు పడక గదుల ఇండ్ల నిర్మాణంలో భూపాలపల్లి నియోజకవర్గం రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిచేలా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని భూపాలపల్లి శాసనసభ్యుడు గండ్ర సత్యనారాయణ రావు అన్నారు.గురువారం ఐడిఓసి కార్యాలయంలో కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి ఇందిరమ్మ ఇండ్లు, రెండు పడక గదుల ఇండ్ల నిర్మాణంపై గృహ నిర్మాణ శాఖ, పంచాయతీరాజ్ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో సకాలంలో ఫోటో క్యాప్చర్ చేయకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎంపీడీవోలు,గ్రామపం



చాయతీ సెక్రటరీలు, గృహ నిర్మాణ శాఖ అధికారులు నిరంతరం క్షేత్రస్థాయిలో పరిశీలనలు నిర్వహించాలని సూచించారు. ఇండ్లు మంజూరు కాబడిన. లబ్ధిదారులు 45 రోజుల్లో నిర్మాణం ప్రారంభించకుంటే రద్దు చేయాలని స్పష్టం చేశారు. ఎంపీడీవోలు, గ్రామపంచాయతీ సెక్రటరీలు, గృహ నిర్మాణ శాఖ ఏఈలు సమన్వయంతో నిర్మాణ పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు.కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇల్లు మంజూరైన లబ్ధిదారులు నిర్మాణం చేపట్టేందుకు మహిళా స్వయం సహాయక సంఘాల ద్వారా రుణ సదుపాయం కల్పించాలని తెలిపారు. ఇల్లు నిర్మించుకునే పరిస్థితులు లేని లబ్ధిదారులకు లక్ష రూపాయల సహాయం అందించాలని సూచించారు. పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ పరిధిలోని ఇందిరమ్మ ఇండ్ల ఖర్చులపై సమగ్ర నివేదిక సమర్పించాలని ఆదేశించారు. నిధుల సమస్య ఏమీలేదని, బిల్లులు ఎప్పటికప్పుడు అప్‌లోడ్ చేస్తే నిధులు మంజూరు అవుతాయని స్పష్టం చేశారు. ప్రగతిలో ఉన్న ఇళ్ల నిర్మాణాన్ని మరింత వేగవంతం చేయాలని సూచించారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి ,గృహ నిర్మాణ శాఖ పీడి లోకిలాల్, పి ఆర్ ఈ ఈ వెంకటేశ్వర్లు, గృహ నిర్మాణ శాఖ డీఈ శ్రీకాంత్, భూపాలపల్లి నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల ఎంపిడిఓలు, తధితరులు పాల్గొన్నారు.

## రఘునాథపాలెం గ్రామపంచాయతీలో

# నూతన పాలకవర్గం అభివృద్ధి దిశగా ముందడుగు

- **తన సొంత రూ.50,000 ఖర్చు చేసి వెంటనే రోడ్డుకు మరమ్మతులు..**
- **ప్రధాన రహదారి మరమ్మతులకు శ్రీకారం, చుట్టినా రాణి...**
- **నూతన సర్పంచ్ పోలే బోయిన రాణి, ఉప సర్పంచ్ కొప్పు క్రాంతి, కి కృతజ్ఞతలు తెలియజేసిన, గ్రామస్తులు**

**పినపాక , జనవరి 8 డి డి 9 (వార్త ఆర్చి)**

కరకగూడెం ,మండలం రఘునాథపాలెం గ్రామపంచాయతీ నూతన సర్పంచ్‌గా ఎన్నికైన పోలే బోయిన రాణి, ఉప సర్పంచ్‌గా కొప్పు క్రాంతి, గ్రామాభివృద్ధే లక్ష్యంగా తమ ఎన్నికల హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి, అధికారంలోకి వచ్చిన వెంటనే సమస్యల పరిష్కారానికి నడుం బిగించారు. అందులో భాగంగా గ్రామానికి అత్యంత కీలకమైన వెంకటాపురం నుండి పద్మాపురం వరకు ఉన్న ప్రధాన రహదారి మరమ్మతులకు శ్రీకారం చుట్టారు. ఈ రహదారి గత కొంతకాలంగా పూర్తిగా దెబ్బతిని ఉండటంతో వాహనదారులు, రైతులు, పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా వర్షాకాలంలో రోడ్డు గుంతలతో నిండి ప్రమాదాలకు కారణమవుతుండేది. ఈ సమస్యను గమనించిన సర్పంచ్ పోలే బోయిన రాణి,



ప్రభుత్వ నిధుల కోసం ఎదురుచూడకుండా తన సొంత డబ్బులుగా రూ.50,000 ఖర్చు చేసి వెంటనే రోడ్డుకు మరమ్మతులు చేయించారు. ఈ పనులకు ఉప సర్పంచ్ కొప్పు క్రాంతి పూర్తి సహకారం అందించారని గ్రామస్థులు తెలిపారు. తాత్కాలికమైనప్పటికీ ప్రజలకు ఉపశమనం కలిగేలా చేపట్టిన ఈ చర్య గ్రామంలో విస్తృతంగా ప్రశంసలు అందుకుంటోంది. ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా చూసి స్పందిస్తూ, అవసరమైతే వ్యక్తిగతంగా ఖర్చు చేయడానికైనా సిద్ధంగా ఉన్న సర్పంచ్ రాణి సేవాభావాన్ని గ్రామపంచాయతీ ప్రజలు కొనియాడుతున్నారు. ఎన్నికల సమయంలో చెప్పిన మాటలను చేతల్లో చూపించడం వల్ల నూతన పాలకవర్గంపై ప్రజల్లో నమ్మకం పెరిగిందని గ్రామస్తులు అభిప్రాయపడుతున్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు నూతన సర్పంచ్ పోలే బోయిన రాణి, ఉప సర్పంచ్ కొప్పు క్రాంతి వారికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, భవిష్యత్తులో కూడా ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలతో గ్రామాన్ని ముందుకు తీసుకెళ్లాలని కోరారు. రఘునాథపాలెం గ్రామపంచాయతీ అభివృద్ధి బాటలో సాగుతుందనే ఆశాభావం ప్రజల్లో వ్యక్తమవుతోంది....



# బాగున్నరా.. అమ్మ !

- **కాంగ్రెస్ మహిళా మంత్రులకు కేసీఆర్ ఆత్మీయ పలకరింపు**

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

ఇంటికి వచ్చిన ఆడబిడ్డలకు అతిధి మర్యాదలతో, పసుపు కుంకుమలు చీర, తాంబూలాలతో సంప్రదాయ సత్కారం. గురువారం ఎర్రవెల్లి నివాసంలో ప్రధాన ప్రతిపక్ష నేత కేసీఆర్‌ను కలిసిన మంత్రులు కొండా సురేఖ, దనసరి సీతక్క మరికొద్ది రోజుల్లో, మేడారం సమ్మక్క సారలమ్మ జాతర ప్రారంభం కానున్న సందర్భంగా, జాతరను సందర్శించాల్సిందిగా కోరుతూ కేసీఆర్ ని ప్రభుత్వం తరఫున వారు ఆహ్వానించారు.



# బిజీ సబ్ ప్లాన్ వెంటనే అమలు చేయాలి

**భూపాలపల్లి జనవరి 8(డిడి 9 వార్త )**

రాష్ట్రంలో బీసీ సబ్ ప్లాన్ వెంటనే అమలు చేయాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ డిమాండ్ చేశారు పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గురువారం నాడు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,

ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ తరహాలోనే బీసీల సమగ్ర అభివృద్ధి కోసం చట్టబద్ధమైన బీసీ సబ్ ప్లాన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు.

తెలంగాణ రాష్ట్ర జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీ వర్గాల సామాజిక-ఆర్థిక స్థితిగతులు మెరుగుపడాలంటే,బీసీ లకు ప్రత్యేక బడ్జెట్ కేటాయింపులు చట్టపరమైన రక్షణ అత్యవసరం అని అన్నారు.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి బీసీల కోసం బడ్జెట్ కేటాయింపులు చేసినప్పటికీ, మొత్తం సుమారు 30 వేల కోట్ల రూపాయల బడ్జెట్‌లో కనీసం 25 శాతం కూడా బీసీల కోసం ఖర్చు చేయకపోవడం బాధాకరం అనివిమర్శించారు.

కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం

ప్రతి బడ్జెట్‌లో బీసీలకు 20,007 కోట్ల నిధులు కేటాయిస్తామని ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.

బీసీల జనాభా నిష్పత్తికి అనుగుణంగా కనీసం 50% పైగా బడ్జెట్ నిధులు కేటాయించాలని, నిధులు పూర్తిగా బీసీల కోసమే ఖర్చు అయ్యేలా బీసీ సబ్ ప్లాన్‌కు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. విద్యారంగంలో బీసీ విద్యార్థుల కోసం ప్రతి మండలంలో బహుజన గురుకుల పాఠశాలలు, కళాశాలలు ఏర్పాటు చేయాలన్నారు.విదేశీ విద్యా పథకాన్ని మరింత సరళతరం చేయాలను, రాష్ట్ర ప్రభుత్వం చేసిన సమగ్ర కుల గణన నివేదికను తక్షణమే బహిర్గతం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ నాయకులు జినుకల శ్రీను, బొట్టు సంపత్, కంకల అశోక్, శ్రీకాంత్,రొడ్డ శ్రీను ,జస్వంత్,రాంబాబు, ప్రభాత్ తదితరులు పాల్గొన్నారు.




## విద్యుత్ అధికారుల ప్రజా బాట

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

రైతులకు విద్యుత్ బాట కార్యక్రమంలో భాగంగా ములుగు ఎస్.ఇ. ఆనందం ఆధ్వర్యంలో ములుగు మండలంలోని మదనపల్లి గ్రామంలో వ్యవసాయ రైతులకు మరియు వినియోగదారులకు అవగాహన కల్పించారు. రైతులు విద్యుత్ ప్రమాదాల బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, స్వంతంగా విద్యుత్ మమ్మత్తులు చేపట్టరాదని తెలిపారు. ఏదైనా సమస్యలు ఉంటే సిబ్బందికి తెలియపరచాలని సూచించారు. ఈ సందర్భంగా రైతులు తమ సమస్యలు తెలియచేయడం తో వెంటనే సరిచేయాలని ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా డి.ఇ. నాగేశ్వర్ రావు , డి.ఇ./టెక్నికల్ రాజు , ఏ.ఇ. రవి , సబ్ ఇంజనర్ హరీష్ , ఎల్.ఐ. జహూరోద్దీన్ , ఏ.ఎల్.ఎం. అశోక్ , విద్యుత్ సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.

## యువత క్రీడ రంగంలో రాణించాలి

**జనగామ టౌన్,జనవరి 08,(డిడి9 వార్త):**



యువత క్రీడ రంగంలో రాణించాలని లింగాల అభిలాష్ రెడ్డి అన్నారు గురువారం జనగామజిల్లా రఘునాతపల్లి మండలం ఇబ్రహీంపూర్ గ్రామంలో తన తండ్రి లింగాల సుభాష్ చందర్ రెడ్డి జ్ఞాపకార్థం ₹12000 విలువగల క్రీడా సమగ్రిని యువత కు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత క్రీడా రంగలో ముందుండాలి అని అన్నారు. ఈ సందర్భంగా ఇబ్రహీంపూర్ గ్రామ యువత కు కృతజ్ఞతలు తెలిపారు




## కొత్తపేట,నామలపాడు సర్పంచులతో కలిసి ఆగ్రో రైతుసేవా కేంద్రాన్ని తనిఖీ

- **మండల వ్యవసాయ అధికారి కే.రాజు.**

**డిడి 9 వార్త మహబూబాబాద్ జిల్లా బ్యూరో (బయ్యారం)జనవరి 8.**

బయ్యారం మండలంలోని కొత్త పేట గ్రామ పంచాయతీ సర్పంచ్ భూక్యా ప్రవీణ్ నాయక్,నామాలపాడు గ్రామ పంచాయతీ సర్పంచ్ వర్గా దీప్తితో కలిసి ఆగ్రో రైతు సేవా కేంద్రం, కొత్తపేట సెంటర్ ను సందర్శించినట్లు మండల వ్యవసాయ అధికారి కే.రాజు తెలిపారు.అక్కడ జరుగుతున్న యూరియా పంపిణీ విధానాన్ని పరిశీలించి,రైతులతో మాట్లాడుతూ, మన బయ్యారం మండలంలో యూరియా నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని రైతులు ఎవ్వరూ ఆందోళన చెందవలసిన అవసరం లేదని ఇద్దరు సర్పంచులు రైతులకు భరోసా కల్పించారు..

# సీతక్కని విమర్శిస్తే సహించేది లేదు

- **ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి**

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

సీతక్క గురించి కారుకూతలు కూస్తే ఊరుకునే ప్రసక్తి లేదని బి.ఆర్.ఎస్.పార్టీ నాయకులకు చురకలు అంటించిన ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ రేగ కళ్యాణి అన్నారు.

● నిజంగా బి.ఆర్.ఎస్.పార్టీ నాయకులకు నిజంగా చిత్తశుద్ధి ఉందా..?

● సీతక్క వీడియోను గురించి మాట్లాడే ప్రతిపక్ష నాయకులు, ఒకసారి మేడారం జాతరకు ఎన్ని రోజుల ముందు ఆ వీడియోలో మాట్లాడింది అనేది తెలుసుకుంటే మంచిది అని ఎద్దేవా చేశారు...

● మేడారం 2022 జాతరకు మూడు రోజుల ముందు కూడా ఇసుక లారీలు ఆపని బి.ఆర్.ఎస్. ప్రభుత్వాన్ని ప్రశ్నించిందని కూడా తెలియని మత్తులో పేటిఎం బ్యాచ్ పని చేస్తున్నారా...?

● సీతక్క కి మేడారం జాతర కోసం ప్రత్యేక ఏర్పాట్లను చేస్తుంది...

● ముఖ్యంగా మేడారం జాతర సందర్భముగా జనవరి 10 నుండి ఫిబ్రవరి 10 వరకు ఇసుక లారీలు బంద్ జేయాలని ఎప్పుడో ప్రకటించింది...

● సీతక్క మీ బి.ఆర్.ఎస్. పార్టీ నాయకులు చేసినట్టు ఎక్కడ కూడా అవినీతి, అక్రమాలు చేయలేదు...

● కావాలని ఒక ఆదివాసీ బిడ్డ సీతక్క గారికి వచ్చిన మంచి పేరును జీర్ణించుకోలేని దొరలు కొందరు నాయకులతో అసత్య ప్రచారాలు చేయిస్తున్నారు.

● సీతక్క ఏనాడు ఆస్తుల, అంతస్తుల కోసం పని చేయలేదు.

● కేవలం సీతక్కకి తెలిసింది ఒక్కటే ప్రజా సేవ.

● అలాంటి సీతక్కని దొరల మాటలు విని బద్నాం చేస్తున్న ఒక్కొక్కరిని సూటిగా ప్రశ్నిస్తున్న...

● బహిరంగంగా చర్చకు సిద్ధం అయితే రండి.. సమ్మక్క సారలమ్మ తల్లుల దగ్గరే కూర్చుందాం

● సీతక్క కేవలం ప్రజల కోసం మాత్రమే పని చేసే నాయకురాలు

● కావాలని కొందరు సీతక్క గారు చేస్తున్న అభివృద్ధిని ఓర్చుకోలేక అక్కసు వెళ్లగక్కుతున్నారు.

● సీతక్కని విమర్శిస్తే నాయకురాలు అవుతుంది అనే భ్రమలో కొందరు ఇలాంటి చిల్లర రాజకీయాలకు తెర లేపుతున్నారు.

● మొన్నటిదాకా మేడారం జాతరలో కమీ



షన్లు అన్నారు.

● కమిషన్ల కోసం పని చేసే పార్టీ మీదని అందుకు ఉదాహరణ యాదాద్రి, కాళేశ్వరం చెప్పగానే ఇప్పుడొక కొత్త నాటకానికి తెర లేపారుని వివరించారు.

● సీతక్క అప్పటి ప్రభుత్వంలో మేడారం జాతరకు మూడు రోజుల ముందు మాట్లాడిన వీడియోను ఇప్పుడు మేడారం జాతర నెల రోజులు ఉండగానే తీసుకువచ్చి సీతక్కని బద్నాం చేయాలనే పెద్ద కుట్రకు తెర లేపారు.

● అయిన వారి అసూయ బుద్ధి అందరికీ తెలుసు

● ఇప్పుడు మేడారం దర్శించుకోవడానికి వెళ్తున్న ప్రతి ఒక్క భక్తుడిని అడిగితే చెప్తాడు మేడారం ఎంత అభివృద్ధి చెందుతుందో అని...

● కానీ బి.ఆర్.ఎస్. పార్టీ నాయకులకు అభివృద్ధి అవసరం లేదు, వారి రాజకీయ ఎదుగుదల తప్ప

● ఇది మీ రాజకీయం.. ఒకరిని విమర్శిస్తే విమర్శకులు అవుతారు, నాయకులు ఎన్నటికి కారు గుర్తుంచుకోండని అన్నారు.

● తెలంగాణ రాష్ట్రంలోనే అత్యంత ప్రజాదరణ కలిగిన ఏకైక నాయకురాలు సీతక్క కేవలం మంచితనం అనే ఆయుధంతో, మానవత్వం అనే ఆభరణంతో, సేవయే పరమావధిగా తన లక్ష్యంగా తన ప్రాంత ప్రజలను ఆపదలో ఆదుకోవడమే లక్ష్యంగా పని చేస్తుంది సీతక్క అని పేర్కొన్నారు.

● అలాంటి సీతక్కని కావాలని బద్నాం చేయాలని చూస్తున్నారని అన్నారు.

దమ్ముంటే చర్చకు మేము సిద్ధం, మీరు సిద్ధమా.. సామాజిక మాధ్యమాల్లో కావాలని అసత్య ప్రచారాలు చేస్తున్న వారందరు వారి గుండెల మీద చేయి వేసుకుని సమ్మక్క సారలమ్మ తల్లుల ఆధ్వర్యంలో కూర్చుందాం రండి అని సవాల్ విసిరారు.

● ఇంకోసారి సీతక్క పైన అసత్య ప్రచారాలు చేస్తే సహించేది లేదని అన్నారు.

● ఖబర్దార్ దొరల దగ్గర బాంచన్ గిరి చేస్తున్న పేటిఎం బ్యాచ్

● డబ్బుల కోసం ఏది పడితే అది రాస్తూ అసత్య ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు

# ఘనంగా ప్రారంభమైన పాత్రాపురం క్రికెట్ టోర్నమెంట్...

- **పాల్గొన్న నాయకులు, కమిటీ సభ్యులు.**

**జనవరి 08 డిడి 9 వార్త వెంకటాపురం.**

వెంకటాపురం మండలం పాత్రాపురం గ్రామంలో సీజన్ 3 క్రికెట్ పోటీలు ఘనంగా గురువారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ.. గతంలో రెండు సీజన్లను దిగ్విజయంగా పూర్తి చేసి మూడో సీజన్ పోటీలను ఈరోజు ప్రారంభించామని.. ఈ పోటీలో ఆరు పంచాయతీల నుంచి క్రికెట్ జట్లు పాల్గొంటున్నాయని, పోటీలో మొదటి బహుమతి 20వేల రూపాయలుగా, రెండవ బహుమతి 10వేల రూపాయలుగా, మూడవ బహుమతి 5 వేల రూపాయలు గెలుచుకునే అవకాశం ఉందని నిర్వాహకులు తెలిపారు. క్రీడలు శరీర దారుఢ్యం పెంపొందిస్తాయని ,క్రీడల వల్ల స్నేహభావం కలుగుతుందని.. స్నేహపూర్వక వాతావరణం లోనే ఈ పోటీలు జరుగుతాయని కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాత్రాపురం వైస్ ఎంపీపీ, సయ్యద్ హుస్సేన్, సర్పంచ్ బొగ్గుల పుష్పావతి, పంచాయతీ సెక్రటరీ జనార్ధన్, టిఆర్ఎస్ నాయకులు గడ్డం వివేక్, డెక్క శేఖర్, బాడిస మల్లయ్య, వాసం ముత్యాలరావు, బొగ్గుల రాజు, బిజెపి నాయకులు బోల్లె సునీల్, తోట సతీష్, మరియు మేనేజ్మెంట్ సభ్యులు సురేష్, నరేష్, ప్రవీణ్, భాస్కర్, రవితేజ, శివ, కళ్యాణ్ అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.



# గ్రామీణ మహిళల రక్షణకు జీఆర్సీలు కీలకం

- **నాలుగు మండలాలకు జెండర్ రిసోర్స్ సెంటర్లు**
- **మహిళల సమస్యలపై జిల్లా స్థాయి శిక్షణ**

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, జనవరి 8, డిడి 9 వార్త**

గ్రామీణ ప్రాంతాల్లో మహిళలపై జరుగుతున్న గృహహింస, లింగ వివక్ష, లైంగిక వేధింపులకు అడ్డుకట్ట వేసేందుకు జెండర్ రిసోర్స్ సెంటర్లు (జీఆర్సీలు) కీలకంగా పనిచేస్తాయని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి విద్యాచందన తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో తొలి దశలో భద్రాచలం, మణుగూరు, సుజాత నగర్, లక్ష్మిదేవిపల్లి మండలాల్లో జీఆర్సీలు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఈ కేంద్రాల ద్వారా బాధిత మహిళలకు తక్షణ సహాయం, కౌన్సిలింగ్, చట్టపరమైన అవగాహనతో పాటు ప్రభుత్వ పథకాల అనుసంధానం కల్పిస్తామని తెలిపారు. జీఆర్సీల నిర్వహణపై ఐడీఓసీ సమావేశ మందిరంలో మండల సమాఖ్య సభ్యులు, ఏపీఎంలు, సోషల్ యాక్షన్ కమిటీ సభ్యులకు జిల్లా స్థాయి శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు ఆమె తెలిపారు.





# అర్హులందరికీ ప్రభుత్వ ఫలాలు


**మహదేవపూర్ జనవరి 8**
**( డిడి 9 వార్త )**

రాజకీయాలకతీతంగా గ్రామంలోని అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తానని మద్దులపల్లి సర్పంచ్ వేల్పుల సరిత అన్నారు. గురువారం నాడు మద్దులపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలోv ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. గ్రామానికి చెందిన అర్హులైన మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి అర్హులైన లబ్ధిదారునికి అందేలా కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తో పాటు ఉప సర్పంచ్ పుప్పిరెడ్డి లచ్చిరెడ్డి, వార్డు సభ్యురాలు పూతలదేవిక, పంచాయతీ కార్యదర్శి స్వాతి, జాడి మొండయ్య,నాయకులు సురేందర్ తదితరులు పాల్గొన్నారు.



# సింగరేణిలో వెంటనే గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలి

- **ఎన్నికలు ఆలస్యం అయితే అన్ని రిజిస్ట్రార్డ్ సంఘాలకు సమాన ప్రాతినిధ్యం కల్పించాలి**
- **ఈపీ ఆపరేటర్స్ అండ్ డ్రైవర్స్ అసోసియేషన్**




**పెద్దపల్లి బ్యూరో, జనవరి 08 (డిడి9 వార్త):**

సింగరేణి కాలరీస్ సంస్థలో గుర్తింపు సంఘం ఎన్నికలు 25 122025తో రెండేళ్ల కాలపరిమితి ముగిసినందున, వెంటనే నూతన గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలని ఈపీ ఆపరేటర్స్ అండ్ డ్రైవర్స్ అసోసియేషన్ యూనియన్ కేంద్ర కమిటీ అధ్యక్షుడు కట్కూరి శ్రీనివాస్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు ఈరోజు డిప్యూటీ సెంట్రల్ లేబర్ కమిషనర్కి (సెంట్రల్), హైదరాబాద్ ఆయన లిఖితపూర్వక లేఖను సమర్పించారు. గుర్తింపు సంఘం కాలపరిమితి ముగిసిన నేపథ్యంలో ఇకపై సంస్థ-యూనియన్ మధ్య జరిగే చర్చలు చట్టబద్ధత కోల్పోయే అవకాశముందని ఆయన లేఖలో పేర్కొన్నారు. ఏదైనా కారణాలతో గుర్తింపు సంఘం ఎన్నికలు ఆలస్యం అయినట్లయితే, నూతన ఎన్నికలు నిర్వహించే వరకు సింగరేణిలో ఉన్న అన్ని రిజిస్ట్రార్డ్ కార్మిక సంఘాలకు సంస్థతో జరిగే సంప్రదింపులు, చర్చల్లో సమాన ప్రాతినిధ్యం కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఇది కార్మికుల ప్రజాస్వామ్య హక్కులను పరిరక్షించడానికీ, పారదర్శకతను కాపాడడానికీ అవసరమని తెలిపారు. కార్మికుల సమస్యలు సక్రమంగా పరిష్కారమవ్వాలంటే చట్టబద్ధమైన గుర్తింపు సంఘం అవసరమని, అందుకే ఎన్నికలను వెంటనే నిర్వహించాలని ఆయన స్పష్టం చేశారు.

# సిద్ధమవుతున్న మేడారం మహాజాతర





- **పనులను పరిశీలించిన మంత్రి సీతక్క**
- **భక్తులకు ఆటంకం లేకుండా పనులు పూర్తి చేయాలని ఆదేశం**
- **గద్దెల ప్రాంతం, జంపన్నవాగు, ప్రధాన రోడ్ల పరిశీలన**
- **అసంపూర్తి పనులు ఉండకూడదని ఆదేశం**

**ఏటూరునాగారం క్రైం, జనవరి 8,(డిడి9 వార్త ):**

ప్రపంచ ప్రఖ్యాత మేడారం సమ్మక్క-సారలమ్మ మహాజాతర సమీపిస్తున్న నేపథ్యంలో, జాతర ప్రాంతంలో చేపట్టిన అభివృద్ధి పనులు భక్తులకు ఎలాంటి ఆటంకం కలిగించకుండా వేగంగా పూర్తి చేయాలని మంత్రి సీతక్క అధికారులను ఆదేశించారు. గురువారం మేడారాన్ని సందర్శించిన మంత్రి, గద్దెల ప్రాంతం, జంపన్నవాగు, రోడ్లగూడెం, చింతలక్రాస్‌తో పాటు గ్రామంలోని ప్రధాన రహదారులను స్వయంగా పరిశీలించారు. జాతరకు వచ్చే లక్షలాది భక్తుల సౌకర్యం దృష్ట్యా, ఏ పనీ అసంపూర్తిగా ఉండకూడదని స్పష్టం చేశారు. మంత్రి వెంట ఆర్‌అండ్‌బీ, పీఆర్ శాఖల అధికారులు, ములుగు జిల్లా కలెక్టర్ దివాకర్ టీఎస్, ఎస్పీ కేకన్, ములుగు డీఎస్పీ, ఏటూరునాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ తదితరులు పాల్గొన్నారు. మిగిలి ఉన్న పనులను రెండు-మూడు రోజుల్లో పూర్తి చేయాలని అధికారులకు మంత్రి కఠిన ఆదేశాలు జారీ చేశారు.

**సీఎం రాకపై హడావుడి...**

సీఎం రాక అవకాశాలు ఉన్నాయన్న సమాచారం నేపథ్యంలో, జాతర ప్రాంతాన్ని మరింత సక్రమంగా సిద్ధం చేయడానికి కలెక్టర్, ఎస్పీ, ఈఎన్‌సీ చీఫ్ మోహన్ నాయక్‌లతో కలిసి మంత్రి జాతర ప్రాంతమంతా కలియ తిరిగారు. ఎక్కడెక్కడ ఏ పనులు పూర్తయ్యాయో, ఎక్కడ లోపాలు ఉన్నాయో అధికారులతో సమీక్ష నిర్వహించారు. అయితే, ఎంత హడావుడి చేసినా అధికారుల పనితీరు మారడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. మంత్రులు హెచ్చరించినా కొందరు అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శలు వస్తున్నాయి.

**ఈసారి పోలీసులదే కీలక పాత్ర**

ఈసారి జరిగే మహాజాతరలో పోలీసులదే కీలక పాత్ర కానుందని అధికారులు స్పష్టం చేస్తున్నారు. భద్రతా ఏర్పాట్లలో భాగంగా కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నట్లు ఎస్పీ కేకన్ తెలిపారు. జాతర ప్రాంతాన్ని వన్‌వే ట్రాఫిక్ విధానంలో నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ఇందుకోసం ఇతర జిల్లాల నుంచి అదనపు పోలీస్ బలగాలను రప్పించేందుకు రాష్ట్ర డీజీపీకి సమాచారం పంపినట్లు వెల్లడించారు. త్వరలోనే అదనపు బలగాలు మేడారం ప్రాంతానికి చేరనున్నాయి.

# క్రీడలు శారీరక మానసిక అభివృద్ధికి దోహదపడతాయి

**చిట్యాల జనవరి 8**
**(డిడి 9 న్యూస్ )**

క్రీడలు శారీరక మానసిక అభివృద్ధికి దోహద పడడమే కాకుండా క్రీడాకారుల మధ్య స్నేహ భావాని సోదర సంబంధాలను మెరుగుపరుస్తాయని అన్నారు. మండల కేంద్రంలో గురువారం నాడు సీఎం కప్ టార్చ్ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని సర్పంచ్ తౌటం లక్ష్మి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. చిట్యాల సర్కిల్లో విద్యార్థులు క్రీడాకారులు క్రీడాభిమానులు మానవహారంగా ఏర్పడ్డారు. సీఎం కప్ క్రీడల గొప్పతనాన్ని సర్పంచ్ తవటం లక్ష్మి వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా డివైస్ ఓ చిర్ర రఘు హాజరై సీఎం కప్ క్రీడలు తెలంగాణ రాష్ట్రంలో రెండవసారి నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామీణ క్రీడాకారుల్లో ఉన్న ప్రతిభను గుర్తించి ప్రపంచ వేదికలలో వారి ప్రతిభను ప్రపంచానికి పరిచయం చేసే విధంగా ఈ సీఎం కప్ క్రీడలు దోహదపడతాయని యువత క్రీడాకారులు సీఎం కప్ లో రిజిస్ట్రేషన్ చేసుకుని క్రీడల్లో పాల్గొనవలసిందిగా పిలుపునిచ్చారు. తాసిల్దార్ షేక్ ఇమామ్ బాబా మాట్లాడుతూ క్రీడలు శారీరక అభివృద్ధికిదోహదపడతాయని అన్నారు.ఈ




కార్యక్రమంలో ఎం ఈ ఓ రఘుపతి, ఎస్సై శ్రవణ్ కుమార్,ఎంపీఓ రామకృష్ణ ఉప సర్పంచ్ బుర్ర వెంకటేష్ గౌడ్. నవిన్ క్రీడాకారుడు వేల్పుల రాజు, ఫిజికల్ డైరెక్టర్లు సూదం సాంబమూర్తి,నూకల లింగయ్య, బండి ప్రసాద్,తెడ్డు స్వరూప రాణి, గాజర్ల శ్రీనివాస్,వెన్నెల ఉమా,అశోక్,భాస్కర్ వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు డివైఎస్ఓ ఆఫీస్ సిబ్బంది సిరి, సాగర్, చల్లా శ్రీనివాస్ రెడ్డి, చిట్యాల గ్రామ కార్యదర్శి రవికుమార్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# పురుషోత్తపట్నంలో వైభవంగా 'విలాసోత్సవం'.. అధికారులకు, గ్రామ పెద్దలకు ఆహ్వానం

**ఎటపాక, జనవరి 08 ( డిడి9 వార్త )**

దక్షిణ అయోధ్యగా విరాజిల్లుతున్న భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామివారికి జరిగే అధ్యయనోత్సవాలలో భాగంగా, ఈనెల 10వ తేదీన పురుషోత్తపట్నంలో నిర్వహించనున్న 'విలాసోత్సవం' కార్యక్రమానికి ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. ఈ మేరకు కార్యక్రమ నిర్వాహకులు హరిచంద్ర నాయక్, గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి కలిసి ఎటపాక మండల అధికారులను మరియు పురుషోత్తపట్నం గ్రామ పెద్దలను గురువారం మర్యాదపూర్వకంగా కలిసి



ఆహ్వాన పత్రికలను అందజేశారు.

**అధ్యయనోత్సవాల ముగింపు సేవ**

శ్రీ వైకుంఠ ఏకాదశి సందర్భంగా భద్రాద్రి రామయ్యకు 24 రోజుల పాటు అత్యంత భక్తిశ్రద్ధలతో అధ్యయనోత్సవాలు జరుగుతాయి. ఇందులో వైకుంఠ ఏకాదశికి ముందు 10 రోజులు పగల్‌పత్, అనంతరం 10 రోజులు రాపత్తు వేడుకలు నిర్వహిస్తారు. ఈ ఉత్సవాలలో చివరి మూడు రోజులను 'విలాసోత్సవం' గా జరుపుకోవడం ఆనవాయితీ. ఈ క్రమంలోనే, గత ఆరు సంవత్సరాలుగా హరిచంద్ర నాయక్ ఆధ్వర్యంలో ఈ విలాసోత్సవాన్ని వైభవంగా నిర్వహిస్తున్నారు.

**10న శ్రీ గోకులరామంలో వేడుక**

ఈ ఏడాది జనవరి 10వ తేదీన (శనివారం) పురుషోత్తపట్నంలోని సెయింట్ ఆన్స్ స్కూల్ పక్కన ఉన్న శ్రీ గోకులరామంలో ఈ విలాసోత్సవ కార్యక్రమం జరగనుంది. ఈ వేడుకకు రావాలని కోరుతూ ఎటపాక తహసీల్దార్ , ఎంపీడీవో సర్కిల్ ఇన్‌స్పెక్టర్, మరియు సబ్ ఇన్‌స్పెక్టర్‌లను నిర్వాహకులు ఆహ్వానించారు. అలాగే గ్రామ పెద్దలను కలిసి ఉత్సవ విశిష్టతను వివరించి, వారిని కూడా ఈ వేడుకలో భాగస్వాములు కావాలని కోరారు.

భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ముగింపు సేవ అయిన విలాసోత్సవాన్ని తరించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు.

# న్యాయసేవాధికార సంస్థ–ట్రాఫిక్ పోలీస్ సంయుక్తంగా రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు, ర్యాలీ

- అరైవ్–అలైవ్' కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల్లో ట్రాఫిక్ నియమాలపై చైతన్యం

**పెద్దపల్లి బ్యూరో, జనవరి 08 (డిడి9 వార్త):**



రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా భవిష్యత్తులో రోడ్డు ప్రమాద రహిత సమాజం నిర్మాణం, ప్రమాదాల వల్ల జరిగే మరణాలను నియంత్రించడమే లక్ష్యంగా మండల న్యాయసేవాధికార సంస్థ, గోదావరిఖని ట్రాఫిక్ పోలీస్ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో అడిషనల్ డిస్ట్రిక్ట్ కోర్ట్ ఆవరణలో విద్యార్థులకు రహదారి భద్రత, ట్రాఫిక్ నియమాలు, న్యాయపరమైన అంశాలపై అవగాహన సదస్సు మరియు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అడిషనల్ డిస్ట్రిక్ట్ జడ్జి డాక్టర్ టి. శ్రీనివాసరావు, గోదావరిఖని ఏసీపీ మడత రమేష్ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అవగాహన సదస్సులో జడ్జి మాట్లాడుతూ... ట్రాఫిక్ నియమాల పాటన వల్ల ప్రమాదాలను ఎలా నివారించవచ్చో, హెల్మెట్, సీట్ బెల్ట్ వినియోగం ప్రాధాన్యత, డ్రంక్ అండ్ డ్రైవ్ వల్ల కలిగే ప్రమాదాలు, మైనర్లు వాహనాలు నడపడం వల్ల ఎదురయ్యే న్యాయపరమైన సమస్యలను విద్యార్థులకు వివరించారు. అలాగే రోడ్డు ప్రమాదాల సమయంలో చట్టపరమైన హక్కులు, బాధ్యతలపై న్యాయసేవాధికారులు అవగాహన కల్పించారు. అనంతరం జడ్జి, పోలీస్ అధికారులతో కలిసి జెండా ఊపి అడిషనల్ డిస్ట్రిక్ట్ కోర్ట్ నుంచి గాంధీ చౌక్ వరకు విద్యార్థులతో రహదారి భద్రతపై నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ ద్వారా ప్రజల్లో ట్రాఫిక్ నియమాలపై అవగాహన పెంపొందించి రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే లక్ష్యమని తెలిపారు. ఈ సందర్భంగా ఏసీపీ మడత రమేష్ మాట్లాడుతూ... ర్యాష్ డ్రైవింగ్, త్రిబుల్ రైడింగ్, రాంగ్ రూట్ డ్రైవింగ్, మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల యువకులు అధికంగా ప్రాణాలు కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థులు రోడ్డు భద్రత రాయబారులుగా మారి కుటుంబ సభ్యులు, మిత్రులు, సమాజంలో ట్రాఫిక్ నియమాలపై చైతన్యం కల్పించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డా. టి. శ్రీనివాసరావు (అదనపు జిల్లా & సెషన్స్ న్యాయమూర్తి), ఐ. సురత్ రాజ్ సింగ్ (సెషన్స్ న్యాయమూర్తి), ఎన్. వెంకట సచిన్ రెడ్డి (ప్రిన్సిపల్ జడ్జి), ధ్రువ వెంకటేష్ (II అదనపు జడ్జి), ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేశ్వర్ రావు, 1 టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి, ట్రాఫిక్ ఎస్ఐలు హరిశేఖర్, రామరాజు, లాయర్లు, కోర్టు సిబ్బంది, ప్రభుత్వ మరియు శ్రీచైతన్య మహర్షి డిగ్రీ కళాశాల విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఉత్సాహంగా ప్రారంభమైన గర్ల్ ఎంపవర్‌మెంట్ మిషన్–2025

- ఎన్‌టీపీసీ రామగుండంలో డీఎంఎస్ అధ్యక్షురాలు రాఖీ సమంత చేతుల మీదుగా ఆవిష్కరణ

**పెద్దపల్లి బ్యూరో, జనవరి 08 (డిడి9 వార్త):**



ఎన్‌టీపీసీ రామగుండంలోని ఈడీసీ హాల్‌లో గర్ల్ ఎంపవర్‌మెంట్ మిషన్ (GEM)-2025 వింటర్ ఓపెనింగ్ కార్యక్రమం ఈరోజు ఘనంగా నిర్వహించారు. సమీప ప్రాంతాల యువతులకు విద్య, నైపుణ్యాభివృద్ధి, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడమే లక్ష్యంగా చేపట్టిన జీఈఎం-2025 వింటర్ సెషన్‌కు ఈ కార్యక్రమంతో అధికారికంగా శ్రీకారం చుట్టారు.

ఈ కార్యక్రమాన్ని డీఎంఎస్ అధ్యక్షురాలు రాఖీ సమంత ప్రారంభించారు. ఆమె జీఈఎం కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభిస్తూ, పాల్గొంటున్న విద్యార్థినులకు జీఈఎం కిట్లను పంపిణీ చేశారు. ఈ కిట్ పంపిణీ ద్వారా యువతుల సమగ్ర అభివృద్ధికి, వారి లక్ష్య సాధనకు ఎన్‌టీపీసీ సంస్థ నిరంతర కృషి చేస్తున్నదని ప్రతిబింబించింది. జీఈఎం కిట్లు అందుకున్న విద్యార్థినులు ఎంతో ఉత్సాహంతో, ఆనందంతో పాల్గొన్నారు. నెలరోజుల పాటు కొనసాగే ఈ కార్యక్రమానికి ఈ ప్రారంభోత్సవం ఉత్సాహభరిత వాతావరణాన్ని కల్పించింది. జీఈఎం-2025 ప్రధాన లక్ష్యాలైన విద్య ద్వారా సాధికారత, అవగాహన పెంపొందింపు, విలువల ఆధారిత విద్యపై ఈ సందర్భంగా ప్రత్యేకంగా ప్రాధాన్యం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జీఈఎం కార్యక్రమానికి సంబంధించిన అధికారులు, సభ్యులు పాల్గొని విద్యార్థినులను ప్రోత్సహిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమం చివరికి ఎన్‌టీపీసీ రామగుండం సమాజాభివృద్ధి, మహిళా సాధికారత కోసం జీఈఎం వంటి ప్రభావవంతమైన కార్యక్రమాలను కొనసాగించాలనే తమ నిబద్ధతను మరోసారి చాటింది.

# జాతీయస్థాయి క్రికెట్ పోటీలకు భద్రాచలం ఆణిముత్యాలు

- ముగ్గురు 'చేతన' అకాడమీ క్రీడాకారుల ఎంపిక
- అభినందించిన ఐటీడీఏ పీవో రాహుల్, ఏఎస్పీ విక్రాంత్ సింగ్

**భద్రాచలం, జనవరి 08 ( డిడి9 వార్త )**






భద్రాద్రి గడ్డపై క్రికెట్ చిన్నారులు మెరిశారు. అశ్వాపురంలో నిర్వహించిన 69వ తెలంగాణ రాష్ట్ర స్థాయి ఎస్జీఎఫ్ అండర్ 14 క్రికెట్ పోటీల్లో ప్రతిభ చాటిన భద్రాచలం *'చేతన బెస్ట్ క్రికెట్ అకాడమీ'*కి చెందిన ముగ్గురు క్రీడాకారులు జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. రాజస్థాన్ వేదికగా జరగనున్న నేషనల్స్‌లో వీరు తెలంగాణ జట్టు తరపున ప్రాతినిధ్యం వహించనున్నారు.

**విజేతలుగా రంగారెడ్డి.. రన్నరప్‌గా ఖమ్మం**

ఉమ్మడి పది జిల్లాల జట్లు తలపడిన ఈ టోర్నీలో రంగారెడ్డి జట్టు విజేతగా నిలవగా, ఖమ్మం జిల్లా జట్టు రన్నరప్‌గా నిలిచింది. విజేతలకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.

**నేషనల్స్‌కు ఎంపికైన క్రీడాకారులు వీరే..**

ఖమ్మం జిల్లా జట్టు నుంచి జాతీయ స్థాయికి ఎంపికైన వారిలో చేతన అకాడమీకి చెందిన నక్క రిత్విక్, రిషికేష్, పంజా విశ్రుత్ కృష్ణ ఉన్నారు. ఈ ముగ్గురు క్రీడాకారులను భద్రాచలం ఐటీడీఏ పీవో రాహుల్ (IAS), ఏఎస్పీ విక్రాంత్ సింగ్ (IPS) ప్రత్యేకంగా అభినందించారు. క్రీడల్లో రాణించి జిల్లాకు, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని వారు ఆకాంక్షించారు.

**కోచ్ హర్షం**

తమ అకాడమీ నుండి ముగ్గురు ప్లేయర్లు ఒకేసారి జాతీయ స్థాయికి ఎంపిక కావడం పట్ల చేతన క్రికెట్ అకాడమీ కోచ్ కుప్పాల తేజ సంతోషం వ్యక్తం చేశారు. క్రీడాకారుల క్రమశిక్షణ, పట్టుదలే వారిని ఈ స్థాయికి చేర్చాయని ఆయన పేర్కొన్నారు.



# ఆర్జీ–3 జీఎం సుంకర మధుసూదన్‌కు ఐఎన్‌టీయూసీ యూనియన్ సన్మానం

- కాంట్రాక్ట్ వర్కర్స్, ఔట్‌సోర్సింగ్ లేబర్ యూనియన్ ఆధ్వర్యంలో అభినందనలు

**పెద్దపల్లి బ్యూరో, జనవరి 08 (డిడి9 వార్త):**

ఆర్జీ-3 ఏరియాకు నూతనంగా బాధ్యతలు చేపట్టిన జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్ గారిని ఐఎన్‌టీయూసీ కాంట్రాక్ట్ వర్కర్స్ ఔట్‌సోర్సింగ్ లేబర్ యూనియన్ ఆధ్వర్యంలో ఈరోజు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ కాంట్రాక్ట్ వర్కర్స్ ఔట్‌సోర్సింగ్ లేబర్ యూనియన్ వైస్ ప్రెసిడెంట్ ఉడుత శంకర్ యాదవ్, జనరల్ సెక్రటరీ బండ కిరణ్ రెడ్డి కలిసి జీఎం సుంకర మధుసూదన్ ని పుష్పగుచ్ఛంతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఆర్జీ-3 ఏరియాలో కార్మికుల సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన సహకారం అందించాలని ఆకాంక్షించారు. ఈ సన్మాన కార్యక్రమంలో ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్ శ్రీరాముల కుమార్, ఓసి టు కాంటాక్ట్ వర్కర్స్ ఫిట్ సెక్రటరీ రథం రాజేశం, యువ నాయకులు అవినాష్, సతీష్ తదితరులు పాల్గొని జీఎంకి అభినందనలు తెలియజేశారు.

# మహిళ మెడలో నుంచి చైన్ స్నాచింగ్ చేసిన దొంగలు

**మంథని, జనవరి 08 (డిడి 9 వార్త)**

రామగిరి మండలం బేగంపేట గ్రామంలో మహిళ మెడలో నుంచి పుస్తెలతాడు లాక్కెళ్లిన ఘటన గురువారం కలకలం రేపింది. గ్రామానికి చెందిన ఓ మహిళపై గుర్తుతెలియని ఇద్దరు దొంగలు బైక్‌పై వచ్చి చైన్ స్నాచింగ్‌కు పాల్పడ్డారు.

ఒంటరిగా బయటకు వెళ్లాలంటే మహిళలు భయపడే పరిస్థితి నెలకొంది. వరుసగా దొంగతనాలు జరుగుతుండటంతో మండల ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. చైన్ స్నాచింగ్ ఘటనలు పెరుగుతుండగా, దొంగలు రామగిరి పోలీసులకు సవాల్ విసురుతున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

# ఉసురు తీసిన..... ఎవుసం

- దుక్కి దున్నుతుండగా ట్రాక్టర్ బోల్తా -పొలంలోనే ప్రాణాలు వదిలిన యువ రైతు

**మహాదేవపూర్ జనవరి8( డిడి 9 వార్త**

వ్యవసాయమే ఆధారంగా జీవిస్తున్న యువరైతు ఆ ఎవుసం పనులు చేస్తుండగానే ప్రాణాలు వదిలాడు. పొలంలో దుక్కి దున్నుతున్న క్రమంలో ట్రాక్టర్ బోల్తాపడటంతో అక్కడికక్కడే ప్రాణాలు వదిలాడు. మహదేవపూర్ మండలం అంబటిపల్లి గ్రామంలో గురువారం నాడు ఈ విషాదకర ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన వడ్ల వినోద్ 29 రైతు తన పొలంలో ట్రాక్టరుతో రూట వెటర్ పనులు నిర్వహిస్తున్న సమయంలో ట్రాక్టర్ అదుపు తప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ట్రాక్టర్ కింద నలిగిపోయిన వినోద్ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. గ్రామస్తుల ద్వారా సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. మృతుని భార్య మౌనిక ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నారు. వినోద్ మృతి వార్త గ్రామంలో తీవ్ర విషాదాన్ని నింపింది. కుటుంబంలో ఆయన ఏకైక ఆధారమైన వినోద్ మరణంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరవుతున్నారు. గ్రామస్తులు పెద్ద సంఖ్యలో ఘటనా స్థలానికి చేరుకుని సంతాపం వ్యక్తం చేశారు.



## రక్త దాన శిబిరం పోస్టర్ ఆవిష్కరించిన జిల్లా కాంగ్రెస్ నేత పైడిపల్లి కిషోర్ బాబు

**బోనకల్,జవనరి08,(డీడీ9 వార్త):**

జాతీయ కాంగ్రెస్ నాయకురాలు వాయినాడ్ పార్లమెంటు సభ్యులు ప్రియాంక గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని తలసేమియా చిన్నారుల కొరకు ఏర్పాటు చేసిన రక్త దాన శిబిరం పోస్టర్ ను మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆవిష్కరించడం జరిగింది,ఈ కార్య క్రమంలో పైడిపల్లి కిషోర్ బాబు మాట్లాడుతూ తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారులకు ప్రతి 15రోజులకు ఒకసారి రక్తం ఎక్కించాల్సి వస్తుంది లేని యెడల వారి ప్రాణాలకు ప్రమాదం అని ,ఎన్నో ఏండ్లుగా రక్త దాన శిబిరాలు ఏర్పాటు చేస్తూ అనేక మంది చిన్నారులకు సహాయ పడుతున్న నిర్వాహకులను అభినందించారు. ప్రతి ఒక్కరూ రక్త దానం చేయాలని ఆయన అన్నారు .ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఎర్రంశెట్టి సుబ్బారావు, గాంధీ పదం కన్వీనర్ పాసంగుల పాటి కోటేశ్వరరావు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నిమ్మతోట జన ప్రియ కుమార్,మధిర నియోజకవర్గ ఉపాధ్యక్షుడు జంగం రాజేష్,మండల కాంగ్రెస్ నాయకులు మరీదు శ్రీనివాసరావు,ఆశ్రయ సేవా సొసైటీ అధ్యకుడు ఇరుగు నవీన్, ప్రధాన కార్యదర్శి తగరం రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## రేపటి నుండే అంబేద్కర్ కప్ మణుగూరు 2026 (సీజన్ 4) క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

- **ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే పాయం గారిని ఆహ్వానించిన టోర్నీ నిర్వాహకులు**

**మణుగూరు. జనవరి 8 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గంలోని మణుగూరు గ్రౌండ్ నందు రేపు అనగా 09/01/2026న ఉదయం 10:00 గంటలకు అంబేద్కర్ కప్ (సీజన్ 4) నియోజకవర్గ స్థాయి ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గౌరవ పినపాక శాసనసభ్యులు శ్రీ పాయం వెంకటేశ్వర్లు గారిని వారి స్వగృహమునకు వెళ్లి ఆహ్వానించిన టోర్నీ నిర్వాహకులు గంగపురి ప్రతాప్, గంగపురి మహేష్, మరియు అశ్వాపురం మండల యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ గొల్లపల్లి నరేష్ కుమార్

# మత్తు పదార్థాలకు బానిసలై భవిష్యత్తును పాడుచేసుకోవద్దు

- **డ్రగ్స్, గంజాయి నిర్మూలనకు సమిష్టి కృషి అవసరం**
- **పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి**

**పెద్దపల్లి బ్యూరో, జనవరి 08 (డిడి9 వార్త):**

విద్యార్థులు చెడు వ్యసనాలకు లోను కాకుండా చదువుపై దృష్టి సారించి ఉన్నత లక్ష్యాలను సాధించాలని పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి సూచించారు. మత్తు పదార్థాలైన గంజాయి, డ్రగ్స్ వినియోగం వల్ల యువత భవిష్యత్తు అంధకారమవుతుందని హెచ్చరించారు.

పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు గురువారం అంతర్గం పోలీస్ స్టేషన్ పరిధిలోని టిటిఎస్ అంతర్గం రామాలయం గ్రౌండ్‌లో "సే నో టు డ్రగ్స్" నినాదంతో గంజాయి, మత్తు పదార్థాల నియంత్రణ, సైబర్ క్రైమ్స్, ట్రాఫిక్ రూల్స్, రోడ్డు సేఫ్టీపై అవగాహన కార్యక్రమాన్ని అంతర్గం



పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి, గోదావరిఖని ఏసీపీ మడత రమేష్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రజలను, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.... విద్యార్థి దశ నుంచే స్పష్టమైన లక్ష్యాలను ఎంచుకొని, కష్టపడి చదివి జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు. మత్తు పదార్థాలకు అలవాటు పడితే ఆరోగ్య, ఆర్థిక, సామాజికంగా తీవ్ర నష్టాలు వాటిల్లడమే కాకుండా తల్లిదండ్రుల సంతోషాన్ని కూడా దూరం చేస్తాయని తెలిపారు. గ్రామాల్లో లేదా పరిసర ప్రాంతాల్లో ఎవరైనా గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాలను వినియోగిస్తున్నా, విక్రయిస్తున్నా వెంటనే స్థానిక పోలీసులకు లేదా నార్కోటిక్ విభాగం 1908 నంబర్‌కు సమాచారం ఇవ్వాలని డీసీపీ పిలుపునిచ్చారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని భరోసా ఇచ్చారు. సైబర్ నేరాలపై మాట్లాడిన డీసీపీ, నేరగాళ్లు ఆధునిక టెక్నాలజీని వినియోగించి మోసాలకు పాల్పడుతున్నారని హెచ్చరించారు. గుర్తు తెలియని వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, మెసేజ్‌లు, ఈమెయిల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని, తెలియని వెబ్‌సైట్లలో వ్యక్తిగత వివరాలు, ఫోటోలు పోస్ట్ చేయవద్దని, ఆన్‌లైన్ లావాదేవీలు లేదా పెట్టుబడులు పెట్టే ముందు జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. ఈ సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ పోలీస్ కళాబృందం సభ్యులు రోడ్ సేఫ్టీ, ట్రాఫిక్ నిబంధనలు, సైబర్ క్రైమ్స్, మూఢనమ్మకాలు, గంజాయి వంటి మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలపై పాటలు, నాటకాల రూపంలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రామగుండం సీఐ ప్రవీణ్ కుమార్, అంతర్గం ఎస్ఐ వెంకట్‌తో పాటు సుమారు 300 మంది మండల ప్రజలు, యువత, విద్యార్థులు పాల్గొన్నారు.

# సింగరేణికి రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన రూ.47 వేల కోట్ల బకాయిలు వెంటనే విడుదల చేయాలి

- **కొత్త గనులు, శాశ్వత సీఎండీ లేకపోతే సింగరేణి మనుగడ కష్టమే: ఏఐటీయూసీ నేతలు**

**పెద్దపల్లి బ్యూరో, జనవరి 08 (డిడి9 వార్త):**

సింగరేణి సంస్థకు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన రూ.47 వేల కోట్ల బకాయిలను వెంటనే విడుదల చేయాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ డిమాండ్ చేశారు. గురువారం గోదావరిఖని ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన ప్రెస్ మీట్‌లో వారు మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన విద్యుత్ సంస్థలు సింగరేణి బొగ్గు, విద్యుత్ వినియోగించుకొని రూ.47 వేల కోట్ల బకాయిలు పెండింగ్‌లో ఉంచడంతో సంస్థ ఆర్థిక పరిస్థితి తీవ్రంగా దెబ్బతిన్నదని వారు తెలిపారు. ఫలితంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు నిలిచిపోయాయని, కార్మికుల జీతాలు చెల్లించడానికి కూడా బ్యాంకుల నుంచి అప్పులు తీసుకో



వాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. సంస్థలో యంత్రాలు పాతబడిపోయి మూలకు పడుతున్నాయని, నూతన యంత్రాలు కొనుగోలు చేయలేకపోవడం వల్ల పాత యంత్రాలతో బొగ్గు ఉత్పత్తి కొనసాగించడం ద్వారా ప్రమాదాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. సింగరేణికి కొత్త గనులు వస్తేనే సంస్థ మనుగడ కొనసాగుతుందని,కొత్త గనులను ప్రైవేటు సంస్థలకు కాకుండా సింగరేణికే కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. అలాగే సంస్థకు శాశ్వత సీఎండీ, డైరెక్టర్ ఫైనాన్స్‌ను నియమించకపోవడం వల్ల గుర్తింపు సంఘం ఏఐటీయూసీతో యాజమాన్యం అంగీకరించిన డిమాండ్లపై సర్క్యులర్లు జారీ కాకుండా కార్మికుల సమస్యలు పరిష్కారం కావడం లేదని విమర్శించారు. మారుపేర్లు, విజిలెన్స్ కేసులు, మెడికల్ బోర్డుల నిర్వహణ, సొంత ఇంటి పథకం అమలు, పెర్క్స్‌పై ఆదాయపన్ను యాజమాన్యం చెల్లించే విధానం వంటి సమస్యలపై ముఖ్యమంత్రికి వినతిపత్రం ఇచ్చి నెలలు గడిచినా పరిష్కారం లేదని ఆరోపించారు. సింగరేణి అభివృద్ధి, కార్మికుల సంక్షేమంపై కోల్‌బెల్ట్ ఎమ్మెల్యే సీపీఐ నాయకుడు కామ్రేడ్ కూనంనేని సాంబశివరావు తప్ప ఇతర ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు చట్టసభల్లో మాట్లాడకపోవడం బాధాకరమని అన్నారు. సింగరేణిలో రాజకీయ జోక్యం మితిమీరడం వల్ల సంస్థ దివాలా తీయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. గుర్తింపు సంఘం కాలపరిమితి సెప్టెంబర్ 2026వరకు ఉన్నప్పటికీ కొన్ని కార్మిక సంఘాలు కార్మికులను తప్పుదోవ పట్టిస్తున్నాయని ఆరోపించారు. గతంలో గుర్తింపు కాలపరిమితి ముగియకముందే ఎన్నికలు పెట్టవద్దని కోరిన సంఘాలే ఇప్పుడు ఎన్నికలు కావాలని డిమాండ్ చేయడం హాస్యాస్పదమని విమర్శించారు. సింగరేణి కార్మికుల హక్కులు, సంక్షేమం కోసం నిరంతరం పోరాడుతున్న సంఘం ఏఐటీయూసీ మాత్రమేనని వారు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో అదనపు ప్రధాన కార్యదర్శి మిర్యాల రంగయ్య, ఉప ప్రధాన కార్యదర్శులు కే. సారయ్య, కందికట్ల వీరభద్రయ్య, మడ్డి ఎల్లా గౌడ్, ఆర్జీ-1 బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం, నాయకులు సంకె అశోక్, సిర్ర మల్లికార్జున్, ఎం.ఎ. గౌస్, ఆజీం పాషా, పర్లపెల్లి రామస్వామి, ఏ.వి. ఎస్. ప్రకాశ్, పెద్దెల్లి శంకర్, నంది నరేష్, మడ్డి కిరణ్, జనగామ జగదీశ్వర్, కార్యాలయ కార్యదర్శి తొడుపునూరి రమేశ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో ఆర్టీవో కార్యాలయం కోసం స్థల పరిశీలన

- **పరిశీలించిన వైరా ఆర్టీవో వరప్రసాద్,తహసిల్దార్ రమాదేవి**

**బోనకల్,జవనరి08,(డీడీ9 వార్త):**

బోనకల్ మండల కేంద్రంలో ఆర్టీవో కార్యాలయం ప్రారంభించేందుకు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు గురువారం బోనకల్ మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయం వెనుక ఉన్న స్థలాన్ని వైరా ఆర్టీవో వరప్రసాద్ మండల తహసిల్దార్ రమాదేవితో కలిసి పరిశీలించారు.ఈ కార్యక్రమంలో యుడిసి ఉపేందర్,ఆర్టీవో కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.







# ఇందిరమ్మ ఇంటితో నెరవేరబోతున్న పేదవారి సొంత ఇంటి కల..

- **ఎమ్మెల్యే పాయం ఆదేశాల మేరకు పేదలకు ఇండ్ల పట్టాలు పంపిణీ చేసిన కాంగ్రెస్ కార్యకర్తలు**

**మణుగూరు.జనవరి 8 (డి డి 9వార్త)**

రాష్ట్రంలో ప్రతి పేదవారు సొంత ఇల్లు నిర్మించుకొని,గౌరవంగా జీవించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ఐదు లక్షల రూపాయల ఆర్థిక సహాయం చేసి వారి గౌరవప్రదమైన జీవితానికి పునాది వేసి పిల్లా పాపలతో సొంత ఇంటిలో జీవించాలని ఆకాంక్షించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రత్యేక చొరవ చూపిస్తూ ప్రతి నియోజకవర్గ ప్రజలకు 3500 ఇళ్లను విడతలవారీగా మంజూరు చేస్తూ బడుగు బలహీన వర్గాలకు ఆసరాగా నిలుస్తున్న ఈ పథకంలో బాగంగా ఈరోజు పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని నాలుగో వార్డు మరియు 12వ వార్డులోని చాపల మార్కెట్ ఏరియాలోను పేదలకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుర్రమ్. రవి,ఇందిరమ్మ కమిటీ సభ్యులు కుర్రం. వీరన్న,ఆముదాల.శ్యామల,కుంచం. పద్మ. ముస్లిం మైనారిటీ అధ్యక్షులు ఎమ్ డి. రహీమ్ పాషా, 12 వ వార్డు ఇన్చార్జి చింతల.కృష్ణ మరియు మున్సిపాలిటీ అధికారులు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మత్తు వద్దు.. గౌరవప్రదమైన జీవితమే ముద్దు: న్యాయమూర్తి పి. శివ నాయక్

- **ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మత్తుమందుల వ్యతిరేక అవగాహన సదస్సు**




**భద్రాచలం, జనవరి 08 డిడి9 వార్త**

తాత్కాలికంగా మత్తు కలిగించే ఆనందం కంటే, జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకున్నప్పుడు సమాజం మనకు ఇచ్చే గౌరవం, ఆనందం కోటి రెట్లు గొప్పదని భద్రాచలం జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ పి. శివ నాయక్ అన్నారు.

గురువారం భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జిల్లా న్యాయ సేవలు ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన మత్తుమందుల అవగాహన, న్యాయ అవగాహన మరియు ఆరోగ్య సంక్షేమ మార్గదర్శక పథకంపై అవగాహన సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్వామి వివేకానంద జయంతి మరియు జాతీయ యువజన దినోత్సవం పురస్కరించుకొని ఈనెల 5 నుంచి 12వ తేదీ వరకు జిల్లాలో నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమాల్లో భాగంగా, కళాశాల విద్యార్థులకు మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాలను విపులంగా వివరించామని తెలిపారు.

యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి విద్య, క్రమశిక్షణ, కృషితో ముందుకు సాగితేనే సమాజంలో గౌరవప్రదమైన స్థానం సంపాదించగలరని ఆయన సూచించారు. చట్టపరమైన పరిణామాలు, ఆరోగ్యంపై దుష్ప్రభావాలు, కుటుంబం మరియు సమాజంపై పడే ప్రభావాలను గుర్తించి సుస్థిర భవిష్యత్తు కోసం సరైన మార్గాన్ని ఎంచుకోవాలని విద్యార్థులకు హితవు పలికారు.

ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డా. కె. జాన్ మిల్టన్, భద్రాచలం జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ దుర్గ భవాని, బార్ అసోసియేషన్ అధ్యక్షులు దేవదానం, శిశు మహిళా సంక్షేమ అధికారి రూప, న్యాయవాది తిరుమలరావు, కళాశాల ఎన్ఎస్ఎస్ పీఓ డా. ఎం. కిరణ్ కుమార్, ఎన్ఎస్ఎస్ పీఓ బి. సుధాకర్ రావు, అధ్యాపకులు ఎన్. హిమజ, కపిలభారతి, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# 69వ SGF అండర్–17 బాలుర జాతీయ కబడ్డీ పోటీలు

- **రెండో రోజు ఉత్కంఠభరితంగా సాగిన మ్యాచ్‌లు**

**పినపాక, జనవరి 8 (డి డి 9 వార్త)**

పినపాక,మండలం బయ్యారం, తెలంగాణ రాష్ట్రంలో స్కూల్స్ గేమ్స్ ఫెడరేషన్ (SGF) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 69వ అండర్-17 బాలుర జాతీయ కబడ్డీ పోటీల్లో భాగంగా గురువారం జరిగిన రెండో రోజు మ్యాచ్‌లు ఉత్కంఠభరితంగా సాగి క్రీడాభిమానులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఉదయం, మధ్యాహ్నం సెషన్లలో వివిధ రాష్ట్రాలు, జాతీయ స్థాయి విద్యా సంస్థల జట్లు అత్యంత పోటీతత్వంతో తలపడుతూ విజయం కోసం హోరాహోరీగా పోరాడాయి.

ఉదయం సెషన్‌లో మధ్యప్రదేశ్ 50-40తో పంజాబ్‌పై, విద్యాభారతి 55-40తో కేవీఎస్‌పై, ఒడిశా 52-43తో చండీగఢ్‌పై గెలుపు సాధించాయి. ఆంధ్రప్రదేశ్ 70-43తో త్రిపురపై ఘన విజయం సాధించగా, పుదుచ్చేరి 60-46 తో సీఐఎస్‌సీఈను మట్టికరిపించింది. తెలంగాణ జట్టు 46-40తో తమిళనాడుపై విజయం సాధించగా, కర్ణాటక 40-35తో ఢిల్లీని, మహారాష్ట్ర 41-34తో హిమాచల్ ప్రదేశ్‌ను ఓడించాయి. రాజస్థాన్ జట్టు 34-22 తేడాతో ఉత్తరాఖండ్‌పై గెలుపొందింది.



మధ్యాహ్నం సెషన్‌లో హర్యానా 71-25తో కేవీఎస్‌పై ఆధిపత్యం చూపింది. మధ్యప్రదేశ్ 52-35తో ఎన్వీఎస్‌ను, మణిపూర్ 49-34తో జార్ఖండ్‌ను, సీబీఎస్ఈ 39-35తో పశ్చిమ బెంగాల్‌ను ఓడించాయి. గుజరాత్ 38-32తో జమ్మూ & కాశ్మీర్‌పై, కేరళ 39-35తో సీబీఎస్ఈ వెల్ఫేర్‌పై గెలుపొందాయి. ఉత్తరప్రదేశ్ 34-32తో ఛత్తీస్‌గఢ్‌పై విజయం సాధించగా, విద్యాభారతి 49-38తో అస్సాం, పంజాబ్ 59-34తో ఎన్వీఎస్‌పై ఘన విజయాలు సాధించాయి.

రెండో రోజు మ్యాచ్‌లలో ఆటగాళ్లు ప్రదర్శించిన శక్తి, నైపుణ్యం, వ్యూహాత్మక ఆటతీరు ప్రేక్షకులను ఉత్సాహపరిచింది. నిర్వాహకులు తెలిపారు, రాబోయే రోజుల్లో పోటీలు మరింత ఉత్కంఠభరితంగా కొనసాగనున్నాయి....



## జనవరి 17నుంచి

# సీఎం కప్ పోటీలు

**బోనకల్,జవనరి08,(డీడీ9 వార్త):**

ఈనెల 17వ తేదీ నుంచి మండల వ్యాప్తంగా 202526 సీఎం కప్ పోటీలు ప్రారంభమవుతాయని డివైఎస్ఓ సునీల్ రెడ్డి తెలిపారు,2025 26 సీఎం కప్ పోటీలలో భాగంగా గురువారం మండల కేంద్రంలోని బోనకల్ బస్టాండ్ బస్టాండ్ సెంటర్లో జ్యోతిని సునీల్ రెడ్డి ఎంపీడీవో రురావత్ రమాదేవి మండల విద్యాశాఖ అధికారి దామాల పుల్లయ్య ఎస్సై పొదిలి వెంకన్న లాంచనంగా వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. స్థానిక కంభం బస్టాండ్ సెంటర్ నుంచి బోనకల్ గ్రామపంచాయతీ కార్యాలయం వరకు వివిధ పాఠశాల నుంచి వచ్చిన విద్యార్థులు అధికారులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సునీల్ రెడ్డి మాట్లాడుతూ గ్రామస్థాయిలో ఈనెల 17 నుంచి 22వ తేదీ వరకు ఆటలు పోటీలు జరుగుతాయని తెలిపారు.

మండల స్థాయిలో 28 నుంచి 31వ తేదీ వరకు పోటీలు జరుగుతాయని తెలిపారు. నియోజకవర్గస్థాయిలో ఫిబ్రవరి మూడు నుంచి ఏడో తేదీ వరకు జరుగుతాయని తెలిపారు. జిల్లాస్థాయిలో ఫిబ్రవరి 10 నుంచి 14వ తేదీ వరకు జరుగుతాయని తెలిపారు. రాష్ట్రస్థాయిలో ఫిబ్రవరి 19 నుంచి 26వ తేదీ వరకు జరుగుతాయని తెలిపారు. పోటి ఆటలు సబ్ జూనియర్, జూనియర్, సీనియర్ విభాగాలలో జరుగుతాయని తెలిపారు. ఆహ్లాదకర పోటీలు చిన్నారులతో జరుగుతాయని తెలిపారు. పారా గేమ్స్ ఓపెన్ కేటగిరిలో జరుగుతాయని తెలిపారు. ఆసక్తి కలిగిన క్రీడాకారులందరూ ఈ పోటీలలో పాల్గొనవచ్చునని ఆయన తెలిపారు. పూర్తి వివరాలు గ్రామ పంచాయతి కార్యాలయాలలో తెలుసుకోవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని వివిధ ప్రభుత్వ ఉన్నత పాఠశాలల పీడీలు ఇమ్మడిశెట్టి నారాయణ, కనకరాజు సత్యానందం, సయ్యద్ నవీద్ పాషా, వివిధ పాఠశాలల పిఈటిలు, విద్యార్థులు, క్రీడాకారులు, పాల్గొన్నారు.





# ప్రతి వ్యాపారస్తుడికీ 'ఫుడ్ లైసెన్స్' తప్పనిసరి ఐటీడీఏ పీఓ బి. రాహుల్

- చిన్న వ్యాపారులందరూ రిజిస్ట్రేషన్ చేసుకోవాలి
- లైసెన్సులతోనే రుణాలకు అవకాశం ఐటీడీఏ పీవో బి. రాహుల్ వెల్లడి
- భద్రాచలంలో ఘనంగా ఫుడ్ సేఫ్టీ లైసెన్స్, రిజిస్ట్రేషన్ మేళా

**భద్రాచలం, జనవరి 08 (డిడి9 వార్త)**

భద్రాచలం పట్టణం తో పాటు పరిసర ప్రాంతాల్లో పెద్ద స్థాయి నుంచి చిన్న స్థాయి వరకు వ్యాపారం చేస్తున్న ప్రతి ఒక్కరూ తమ వ్యాపార స్వభావాన్ని బట్టి తప్పనిసరిగా లైసెన్స్ లేదా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ స్పష్టం చేశారు.

గురువారం ఐటీడీఏ ప్రాంగణం లోని గిరిజన భవనంలో ఐటీడీఏ మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి కార్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన లైసెన్స్-రిజిస్ట్రేషన్ మేళా కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వ్యాపారస్తులకు లైసెన్స్, రిజిస్ట్రేషన్ కాపీలను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ--- భద్రాచలం పట్టణంలో ఆహార పదార్థాలు విక్రయిస్తున్న ప్రతి వ్యాపారి—రెస్టారెంట్లు, బేకరీస్, ఫుడ్ స్టాల్స్, టిఫిన్ సెంటర్లు, చిన్న బడ్డీ కోట్లు, పానీపూరీ సెంటర్లు, కూరగాయల వ్యాపారులు తప్పనిసరిగా లైసెన్సులు పొందాలని, చిన్న వ్యాపారులు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచించారు. లైసెన్స్ లేదా రిజిస్ట్రేషన్ కలిగి ఉండటం ద్వారా వ్యాపారం చేసేందుకు చట్టబద్ధమైన అనుమతి లభిస్తుందని, ఎఫ్ఎస్ఎస్ఐ ద్వారా ఫుడ్ సేఫ్టీ అథారిటీ లైసెన్స్ మంజూరవుతుందని తెలిపారు. అలాగే రిజిస్ట్రేషన్, లైసెన్స్ ఉన్న వ్యాపారస్తులకు వ్యక్తిగతంగా బ్యాంకు రుణాలు పొందేందుకు కూడా అవకాశాలు మెరుగవుతాయని అన్నారు. లైసెన్సులు లేకుండా వ్యాపారం చేస్తే ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీలు నిర్వహించిన సమయంలో తప్పనిసరిగా సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. అందుకే ప్రతి వ్యాపారస్తుడు ముందస్తుగా లైసెన్సులు తీసుకోవాలని సూచించారు. ప్రస్తుతం రిజిస్ట్రేషన్ ప్రక్రియ వేగంగా పూర్తవుతుందని, లైసెన్స్ మంజూరైన వెంటనే నేరుగా మొబైల్ ఫోన్‌కు సందేశం వస్తుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఫుడ్ సేఫ్టీ అధికారి శరత్, సిబ్బంది, వివిధ వ్యాపార యజమానులు పాల్గొన్నారు.





# చేపలు దొంగలు ఎవరు? ఇంటి దొంగలా? బయటి దొంగలా?

- కలకోట చెరువులో చేపల వేటకు దొంగల యత్నం
- దొంగలు పరార్ చేపలు వలలు బుట్టలు స్వాధీనం
- ఇంటి దొంగల సహకారంపై గ్రామంలో గుసగుసలు?

**బోనకల్,జవనరి05,(డీడీ9 వార్త):**

మండలంలోని కలకోట పెద్ద చెరువులో చేపలను దొంగతనంగా పట్టేందుకు దొంగలు చేసిన ప్రయత్నాన్ని మత్స్యశాఖ సహకార సంఘం(N49) సభ్యులు అడ్డుకున్నారు.బుధవారం అర్ధరాత్రి సమయంలో దొంగలు చెరువులోకి చొరబడి పెద్ద ఎత్తున చేపలను పట్టేందుకు ప్రయత్నించినట్లు స్థానికులు తెలిపారు,చెరువులో అనుమానాస్పద కదలికలను అలికిడిని గమనించిన సభ్యులు కాపలా దారులతో కలిసి చెరువు వద్దకు చేరుకుని దొంగలను తరిమికొట్టారు. ఈ క్రమంలో దొంగలు ఉపయోగిస్తున్న వలలు, బుట్టలు, ఇతర చేపల వేట సామగ్రిని సభ్యులు స్వాధీనం చేసుకున్నారు. దుండగులు మాత్రం చీకటిని ఆసరాగా చేసుకుని అక్కడి నుంచి పరారైనట్లు సమాచారం. ఈ ఘటనతో గ్రామంలో సొసైటీ సభ్యులు ఆందోళన చెందుతున్నారు, ఈ చెరువును జీవనధారంగా చేసుకొని సభ్యులు ఆర్థికంగా లబ్ధిపొందుతున్నారు గత కొంతకాలంగా చేపల పెద్దచెరువుపై దొంగల కన్ను పడుతుండటంతో ఆర్థికముగా నష్ట పోతున్నామని సభ్యులు ఆవేదన చెందుతున్నారు.

**ఇంటి దొంగల సహకారం పై గ్రామం లో చర్చ?**

ఇంటి దొంగను ఈశ్వరుడైనా పట్టుకోలేదని సామెతను ప్రజలు చర్చించుకొంటున్నారు, గ్రామంలో చాలామంది యువకులు చేపలు పట్టడంలో మంచి నైపుణ్యం కలవారున్నారని గతంలో చేపలు దొంగతనానికి పాల్పడినప్పుడు రాజకీయంగా వెనుకేసుకు రావడం,తగిన చర్యలు తీసుకోక పోవడం వలన నేడు ఇంటిదొంగల సహకారంతోనే దొంగలు ఇంత దుచ్చర్యకు పాల్పడుతున్నారని ప్రజలు చర్చించు కొంటున్నారు

అయితే టన్నులు టన్నులు పట్టేంత కళానైపుణ్యం స్థానికులకు లేదని ఇంతటి వలలు ఇక్కడివి కావని చర్చిస్తున్నారు ఏది ఏమైనా




సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి చెరువులకు భద్రత కల్పించాలని,రాత్రివేళల్లో గస్తీ పెంచాలని సభ్యులు, గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

# గిరిజన పాఠశాలల్లో పెండింగ్ పనులు వెంటనే పూర్తి చేయాలి: ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సవ్యసాచి ఘోష్

- జనవరిలో పనులు ప్రారంభించి ఫిబ్రవరి 15 కల్లా ముగించాలి
- విద్యార్థుల ఖాతాల్లో 'జీరో బ్యాలెన్స్' ఉండకూడదు: స్కాలర్‌షిప్‌ల విడుదలపై ఆదేశం
- ఐటీడీఏ పరిధిలో రూ. 79.61 కోట్లతో మరమ్మతులు

**భద్రాచలం జనవరి 08 డిడి9 వార్త**

గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాల మరియు వసతి గృహాలలో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు మినిస్ట్రీ ఆఫ్ ట్రైబల్ అఫైర్స్, దర్తీయాప డిఎజుగా మరియు తెలంగాణ ప్రభుత్వం ద్వారా విడుదల అయ్యే నిధులతో వెంటనే పనులు ప్రారంభించి త్వరితగతిన పూర్తి చేయాలని తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ స్పెషల్ చీఫ్ సెక్రటరీ సవ్యసాచిఘోష్ సంబంధిత డిడి ట్రైబల్ వెల్ఫేర్, డిటిడిఓ లకు ఆదేశించారు. గురువారం నాడు హైదరాబాద్ గిరిజన సంక్షేమ కమిషనర్ కార్యాలయం నుండి అడిషనల్ సెక్రటరీ సర్వేశ్వర్ రెడ్డి మరియు టి సి ఆర్ టి ఎన్ టి డైరెక్టర్ సమజ్వాలతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని గిరిజన సంక్షేమ శాఖలో చదువుతున్న గిరిజన విద్యార్థినీ విద్యార్థులకు పోస్ట్ మెట్రిక్, ఫ్రీ మెట్రిక్ మరియు కాస్మోటిక్ చార్జీలు పెండింగ్ లేకుండా పూర్తిస్థాయిలో అందేలా చూడాలని, ప్రతి పిల్లవాడు అకౌంట్లో జీరో బ్యాలెన్స్ ఉండాలని అన్నారు. చలికాలం నడుస్తున్నందున ప్రతి గిరిజన సంక్షేమ శాఖ ఇన్స్టిట్యూషన్లో సోలార్ వాటర్ హీటర్లు మరియు ఉలెన్ బ్లాంకెట్స్ తప్పనిసరిగా పిల్లలకు అందించాలని, ధర్తి ఆభ జాన్ జన్ జాతీయ జాతీయ ఉత్కర్ష పథకంలో జిపిఎస్ పాఠశాలల్లో డిఎల్డెస్కు బల్లలు టాయిలెట్స్ అడిషనల్ క్లాస్ రూమ్స్ స్టాఫ్ రూమ్ వంటి ప్రతిపాదనలు సంబంధిత గిరిజన సంక్షేమ శాఖ ఇంజనీర్లు తయారు చేసి పనులు ప్రారంభించాలని అన్నారు. తెలంగాణ గిరిజన సంక్షేమ శాఖ ఇన్స్టిట్యూషన్లకు వివిధ రకాల రిపేర్ల కొరకు 79. 61 కోట్లు విడుదలయ్యాయి అని స్టేట్లో ఉన్న 567 స్కూల్ లకు డ్రైనేజీలు, వైట్ వాష్, శానిటేషన్ కరెంట్ ఇతర రిపేర్ల కొరకు పనులు ప్రారంభించాలని పనులు నాణ్యతగా ఉండేలా చేయించాలని అన్నారు. సంబంధిత డీడీలు డిటిడివోలు జిసిసికి సంబంధించిన పెండింగ్ బిల్స్ ఏమైనా ఒకతక్కువ ఉంటే సరి చేసుకోవాలని లేనియెడల సంబంధిత హెచ్ఎం వార్డెన్ లపై శాఖ పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. 2025 26 విద్యా సంవత్సరంలో విద్యార్థుల యొక్క కాస్మోటిక్ చార్జెస్ నేరుగా వారి ఖాతాలో జమ కావడానికి పిల్లల యొక్క బ్యాంక్ అకౌంట్ నెంబర్స్ తీయించాలని అన్నారు. మినిస్టరీ ఆఫ్ ట్రైబల్ వెల్ఫేర్ ఎఫైర్స్ న్యూఢిల్లీ ఈనెల 16 ,17 తేదీలలో నేషనల్ కాన్ఫరెన్స్ వర్క్ షాప్ నిర్వహించడం జరుగుతుందని ప్రతి ఐటీడీఏ నుంచి 25 మంది గిరిజనులు వివిధ వృత్తులు చేసుకునే వారిని ఎంపిక చేసి పంపించాలని అన్నారు. అలాగే ఆర్వొ ఎఫ్ఆర్ ద్వారా పోడు పట్టాలు ఉన్న గిరిజన రైతుల ఆధార్ జనరేషన్ కాక పోవడంతో రైతు భరోసా ఇతర క్రాప్ లోన్స్ రావట్లేదని ఐటిడిఏ వారిగా త్వరితగతిన క్లియరెన్స్ చేయాలని అన్నారు. ఐటీడీఏ పిఓపి రాహుల్ మాట్లాడుతూ తమరి సూచనలు ప్రకారము భద్రాచలం ఐటీడీఏ గిరిజన



సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడపబడుతున్న గిరిజన సంక్షేమ శాఖ పాఠశాలలో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించడానికి అధికారులకు ఆదేశాలు జారీ చేస్తామని, పోస్ట్మెట్రిక్, ప్రీ మెట్రిక్ స్కాలర్షిప్ లు అందరికీ అందేలా చూస్తామని, జిపిఎస్ పాఠశాల కొరకు మరియు ఆశ్రమ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు సౌకర్యాలు కల్పించడానికి ఏమైనా రిపేర్లు ఉంటే ప్రతిపాదనలు తయారు చేసి జనవరిలో పనులు ప్రారంభించి ఫిబ్రవరి 15 వరకు కంప్లీట్ చేస్తామని,పోడు పట్టా కలిగిన రైతులకు సంబంధించిన సమస్యలు పరిష్కరించి వారికి రైతు భరోసా బ్యాంకు ద్వారా ఇతర రుణాలు అందేలా చూస్తామని చీఫ్ సెక్రటరీకి తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ మధుకర్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ సిబ్బంది రామకృష్ణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.